http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 25 జనవరి 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# తెలంగాణలో పెట్టుబడులు

- 16 ప్రముఖ సంస్థలు.. 1,64, 050 కోట్ల పెట్టుబడులు
- తెలంగాణ రైజింగ్ అనే నినాదాన్ని నిజం చేసి చూపించాం
- పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాదును నెలకొల్పాం
- కాంగ్రెస్ సోషల్ మీడియా గురువారం ఉదయం నుంచి ఇవే లెక్కలు చెబుతోంది
- సన్ పెట్రో కెమికల్స్ అనే సంస్థ 45,500 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమైంది
- ఈ కంపెనీ భారీపంప్డ్ స్టోరేజీ విభాగంలో కార్యకలాపాలు సాగిస్తుంది.




హైదరాబాద్

16 ప్రముఖ సంస్థలు.. 1,64, 050 కోట్ల పెట్టుబడులు..(1.79 లక్షల కోట్లు అని కాంగ్రెస్ చెబుతోంది) 47,550 ఉద్యోగాలు.. పరోక్షంగా అంతకుమించి.. తెలంగాణ రైజింగ్ అనే నినాదాన్ని నిజం చేసి చూపించాం.. పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాదును నెలకొల్పాం.. కాంగ్రెస్ సోషల్ మీడియా గురువారం ఉదయం నుంచి ఇవే లెక్కలు చెబుతోంది. సన్ పెట్రో కెమికల్స్ అనే సంస్థ 45,500 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమైంది. ఈ కంపెనీ భారీపంప్డ్ స్టోరేజీ విభాగంలో కార్యకలాపాలు సాగిస్తుంది. జల విద్యుత్తు, సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది. నాగర్ కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో ప్లాంట్లు ఏర్పాటు చేయనుంది.. 3400 మెగా వాట్ల పంప్డ్ స్టోరేజ్ హైడ్రో విద్యుత్ ను ఉత్పత్తి చేస్తుంది. 5,440 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తుంది.అమెజాన్ కంపెనీ వెబ్ సర్వీసెస్ విభాగంలో పెట్టుబడులు పెట్టనుంది. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ సర్వీసెస్ డేటా సెంటర్ విభాగంలో 60 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనుంది.కంట్రోల్ ఎస్ అనే సంస్థ అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయనుంది. 400 మెగాబట్ల సామర్థ్యంతో డాటా సెంటర్ నిర్మించనుంది. ఇందులో భాగంగా 10 వేల కోట్లు - మిగతా3లో

# ఎన్టీఆర్ రాజకీయాల్లో పెనుమార్పులు తెచ్చారు



- ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తెచ్చారన్న కేంద్రమంత్రి
- బీహార్‌లో కర్పూరీ ఠాకూర్ అద్భుతమైన పాలన అందించారు
- అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ ఓడించిందన్న కిషన్ రెడ్డి
- తెలంగాణ కంపెనీలనే దావోస్ కి తీసుకెళ్లి ఒప్పందాలు చేసుకున్నారు
- ఒప్పందాలు పేపర్లకే పరిమితం కాకూడదన్న కిషన్ రెడ్డి
- క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభం కావాలని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను వేధిస్తోందని విమర్శ

హైదరాబాద్

స్వర్గీయ నందమూరి తారక రామారావు రాష్ట్రంలో రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకువచ్చారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకు వచ్చి, చివరి వ్యక్తికి కూడా ఈ పథకాలు అందేలా చూశాడని కొనియాడారు. బీహార్ మొదటి కాంగ్రెస్సేతర సీఎం కర్పూరీ ఠాకూర్ కూడా ప్రజలకు అద్భుతమైన పాలన అందించారని ప్రశంసించారు. ఎస్సీ, ఎస్టీ, - మిగతా3లో



## దళిత ఓట్లపై ప్రధాన పార్టీల గురి

- మరి ఆ ఓటర్లు ఎవరివైపో..!
- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో త్రిముఖ పోరు జరగబోతోంది.
- మూడు ప్రధాన పార్టీలు పోటీపడి ఓటర్లపై హామీలు
- ఈసారి ఢిల్లీలో దళితుల ఓట్లు మూడు పార్టీల మధ్య చీలిపోయే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా




## మద్యం ప్రియులకు షాకింగ్ న్యూస్

- ఇకపై ఆ ప్రాంతాల్లో లిక్కర్ బంద్..!
- మధ్యప్రదేశ్‌లోని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ప్రభుత్వం కీలక నిర్ణయం
- రాష్ట్రంలోని 17 ముఖ్య నగరాల్లో మద్య నిషేధాన్ని విధిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటన
- రాష్ట్రంలో మద్య నిషేధం దిశగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో కొన్ని నగరాల్లో నిషేధాజ్ఞలు విధిస్తూ నిర్ణయం
- ఈ మేరకు రాష్ట్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

గ్రామ సభల్లో మర్లబడుతున్న

# తెలంగాణ

- ప్రభుత్వ ఫెయిల్యూర్‌కు ఇదే నిదర్శనం
- జనవరి 26న మరో మోసానికి సిద్ధమైంది
- సంక్షేమ పథకాలు పేదలకు అందించాలనే ఆలోచన కంటే, కోతలు పెట్టి ఎలా అందకుండా చేయలన్న దానిపైనే కాంగ్రెస్ దృష్టి
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



హైదరాబాద్

గ్రామసభల్లో తెలంగాణ ప్రజలు మర్లబడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. గ్రామ సభలు రణసభలుగా మారాయంటేనే.. కాంగ్రెస్ సర్కార్ ఫెయిల్యూర్‌కు నిదర్శనం అని హరీశ్‌రావు చెప్పారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామసభలో మాజీ సర్పంచ్ - మిగతా3లో

# పార్టీలో సమస్యలపై కమిటీ



- పార్టీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం
- ఆ నివేదిక తర్వాతే మహిపాల్‌పై నిర్ణయం
- కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారన్న అంశంపై కూడా కమిటీ అధ్యయనం చేస్తుందని
- కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కొంత సమస్య ఉంది
- ఏ పార్టీ వాళ్ళు అని తాము చూడడం లేదని.. పెద్దవాళ్ళకి పథకాలు ఇస్తున్నామని
- కాంగ్రెస్ ఉంటేనే పెట్టుబడులు వస్తాయని మరోసారి నిరూపితమైంది
- ఆ పెట్టుబడుల ద్వారా 75 వేల వరకు ఉద్యోగాలు: టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్

“కేసీఆర్ ఫోటోను పెట్టుకుంటా.. నాకు ఇష్టమైతేనే రేవంత్ రెడ్డి ఫోటో పెడతా ” అంటూ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సీరియస్ అయ్యారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... గూడెం మహిపాల్ రెడ్డి మాటలను తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై కమిటీ రిపోర్ట్ ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కొంత సమస్య ఉందని.. కమిటీ వేశామని.. కమిటీ అన్ని విషయాలపై అధ్యయనం చేస్తుందని పీసీసీ చీఫ్ చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారన్న అంశంపై కూడా కమిటీ అధ్యయనం చేస్తుందని చెప్పారు. పార్టీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గతంలో ఎమ్మెల్యేల ద్వారానే లబ్దిదారుల ఎంపిక జరిగిందని తెలిపారు. ఏ పార్టీ వాళ్ళు అని తాము చూడడం లేదని.. పెద్దవాళ్ళకి పథకాలు ఇస్తున్నామని వెల్లడించారు. పెట్టుబడి పెట్టడానికి అనేక కంపెనీలు వస్తాయని.. అందులో మేఘా కృష్ణారెడ్డి కంపెనీ - మిగతా3లో

# 2019లోనే లోపాలను గుర్తించాం



- అప్పుడే సమస్యను పరిష్కరించి ఉంటే మేడిగడ్డ ఆనకట్టకు ఇంత ప్రమాదం వాటిల్లేది కాదు
- వంద శాతం క్వాలిటీ నిర్మాణం చేశాం
- నీరు నిల్వ చేసిన మొదటి సీజన్ తరువాతే మేడిగడ్డ ఆనకట్టలో సమస్యలు
- నీటిపారుదల శాఖ ఇచ్చిన డిజైన్స్, డ్రాయింగ్స్ ప్రకారమే మేడిగడ్డ ఆనకట్ట నిర్మించాం
- డిజైన్‌లో అంచనా వేసిన ప్రవాహ వేగం కంటే ఎక్కువగా ఉన్నందునే ఆనకట్ట దిగువన అప్రాన్, సీసీ బ్లాకులు దెబ్బతిన్నాయి
- సంచలన విషయాలు బయటపెట్టిన ఎల్ అండ్ టీ..


హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలపై కమిషన్ శుక్రవారం చేపట్టిన విచారణ ముగిసింది. విచారణకు హాజరైన ఎల్ అండ్ టీ ప్రతినిధులు కీలక విషయాలను వెల్లడించారు. ఎల్ అండ్ టీ ప్రాజెక్టు డైరెక్టర్ రామకృష్ణ రాజు, వైస్ చైర్మన్ సురేష్, రజినీష్.. కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. ప్రాజెక్టు నిర్మాణం, నాణ్యత, బ్లాక్ సెవెన్ కుంగుబాటుపై కమిషన్ వరుస ప్రశ్నలు సంధించగా.. ఎల్ అండ్ టీ ప్రతినిధులు కీలక విషయాలను బహిర్గతం చేశారు. నిర్మాణంలో నాణ్యత పాటించారా అని కమిషన్ ప్రశ్నించగా.. వంద శాతం క్వాలిటీ నిర్మాణం చేశామని ఎల్ అండ్ టి ప్రతినిధులు సమాధానమిచ్చారు. నీటిపారుదల శాఖ ఇచ్చిన డిజైన్స్, డ్రాయింగ్స్ ప్రకారమే మేడిగడ్డ ఆనకట్ట నిర్మించామన్నారు. డిజైన్‌లో అంచనా వేసిన ప్రవాహ వేగం కంటే ఎక్కువగా ఉన్నందునే ఆనకట్ట దిగువన అప్రాన్, సీసీ బ్లాకులు దెబ్బతిన్నాయని ప్రతినిధులు - మిగతా3లో

# దళిత ఓట్లపై ప్రధాన పార్టీల గురి

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోరు జరగబోతోంది. ఓటర్లను ఆకర్షించేందుకు మూడు ప్రధాన పార్టీలు పోటీపడి ఓటర్లపై హామీలు గుప్పిస్తున్నాయి. ముఖ్యంగా ఈ ఎన్నికల్లో కీలకంగా మారే దళిత ఓటర్లపై మూడు పార్టీలు ప్రత్యేకంగా దృష్టిసారించాయి. దాంతో ఈసారి ఢిల్లీలో దళితుల ఓట్లు మూడు పార్టీల మధ్య చీలిపోయే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో 12 ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాలు ఉన్నాయి. అంతేగాక మరో 30 నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను నిర్ణయించే స్థాయిలో దళితుల ఓట్లు ఉన్నాయి. ఢిల్లీలో గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ దళిత ఓటర్లు బీజేపీ వైపే మొగ్గుచూపారు. ఆప్ రెండు పర్యాయాలు వరుసగా అధికారంలోకి రావడంలో దళితుల ఓట్లు కీలకపాత్ర పోషించాయి. అయితే రెండు సార్లు ఆప్‌కు అధికారం కట్టబెట్టినా దళితుల జీవితాల్లో పెద్దగా మార్పు రాలేదు. దాంతో దళితుల్లో కొందరు ప్రస్తుతం ఆప్‌పై అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. అందుకే ఈ ఎన్నికల్లో ఆప్‌కు దళితుల మద్దతు తగ్గే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు, సబాల్టర్న్ మీడియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ కుశ్ అంబేద్కర్?వాదీ చెప్పారు. ఇక బీజేపీకైతే ఢిల్లీలో ఎప్పుడూ దళితుల ఆదరణ లభించలేదు. అందుకే 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో 12 ఎస్సీ నియోజకవర్గాల్లో ఒక్కటంటే ఒక్కటి కూడా బీజేపీ గెలుచుకోలేకపోయింది.

అంతకుముందు జరిగిన ఎన్నికల్లో కూడా బీజేపీ 2-3 సీట్లతో మాత్రమే సరిపెట్టుకుంది. దాంతో ఈసారైనా దళిత ఓటర్ల మనసు గెలువాలని ఆ పార్టీ ప్రణాళిలు సిద్ధం చేస్తోంది. దళితులను ఆకర్షించేందుకు అనేక వ్యూహాలను రచిస్తోంది.



వారిని ఊరించే హామీలు గుప్పిస్తోంది. దళిత మెజారిటీ నియోజకవర్గాల్లో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోంది. దళితుల ఓట్లను ఆకర్షించేందుకు గత కొన్ని నెలలుగా బీజేపీ ఎస్సీ మోర్చా ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇదిలావుంటే ఆప్‌పై దళిత ఓటర్లు అసంతృప్తిగా ఉండటంతో తమకు ఎస్సీ నియోజకవర్గాలు కలిసి వస్తాయని కాంగ్రెస్ పార్టీ లెక్కలు వేస్తోంది. కానీ దళిత ఓటర్లను ఆకర్షించడంలో మాత్రం కాంగ్రెస్ ఆలస్యం చేస్తోంది. ఈ విషయాన్ని గత ఏడాది ఆప్ నుంచి బయటకు వచ్చి కాంగ్రెస్‌లో చేరిన మాజీ మంత్రి రాజేంద్ర పాల్ గౌతమే స్వయంగా చెప్పారు. దళిత ఓటర్లను ఆకర్షించేలా ముందే ప్రచారం ప్రారంభించి ఉంటే మరింత మద్దతు పొందేవాళ్లమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో ఆప్‌కు దళితుల్లో ఆదరణ తగ్గినప్పటికీ మెజారిటీ దళిత ఓటర్లు ఆప్ వైపే మొగ్గే అవకాశం కనిపిస్తున్నది. ఎందుకంటే బీజేపీపై ఢిల్లీ దళితుల్లో అనాదిగా సదభిప్రాయం లేకపోవడం, కాంగ్రెస్ పార్టీ దళితులను ఆకర్షించడంలో విఫలం కావడం లాంటి పరిణామాలు ఆప్‌కు కలిసివచ్చేలా ఉన్నాయి. మూడు పార్టీలను పోల్చి చూస్తే తమకు ఆపే బెటర్ అనే ఆలోచనలో మెజారిటీ దళితులు ఉన్నారు.

# మద్యం ప్రియులకు షాకింగ్ న్యూస్

మధ్యప్రదేశ్‌లో మద్య నిషేధం మొదటి నుండి పెద్ద సమస్యగా మారింది. దీనిపై అధికార పక్షంతోపాటు ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. 2023లో రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మద్య నిషేధం అంశం హాట్ టాపిక్‌గా మారింది. ఎన్నికలు ముగిసిన ఒక సంవత్సరం తర్వాత, రాష్ట్రంలోని మోహన్ యాదవ్ ప్రభుత్వం శుక్రవారం(జనవరి 24) రాష్ట్రంలోని 17 ప్రధాన నగరాల్లో మొదటి దశలో మద్యాన్ని నిషేధించాలని నిర్ణయించింది. ఇందులో ఉజ్జయిని మున్సిపల్ కార్పొరేషన్ కూడా ఉంది. ప్రభుత్వ నిర్ణయాన్ని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ వివరిస్తూ, రాష్ట్రాన్ని మద్య నిషేధ రాష్ట్రంగా మార్చేందుకు తొలి అడుగుపడిందన్నారు. ఇందులో భాగంగా తొలుత 17 మతపరమైన పట్టణాలలో మద్యం దుకాణాలను మూసివేస్తున్నట్లు సీఎం మోహన్ యాదవ్ ప్రకటించారు. మునిసిపల్ కార్పొరేషన్ ఉజ్జయినితో పాటు, మునిసిపల్ కార్పొరేషన్ మెహర్, డాటియా, పన్నా, మాండ్లా, ముల్తాయ్, మందసౌర్, నగర పంచాయతీ ఓర్చా, చిత్రకూట్, అమర్‌కంటక్, మహేశ్వర్, ఓంకారేశ్వర్, మండలేశ్వర్ వంటి నగరాల్లో మద్యం దుకాణాలు మూసివేయనున్నట్లు సీఎం చెప్పారు. గ్రామ పంచాయతీలో సల్కాన్‌పూర్, బండక్‌పూర్, కుందల్‌పూర్, బర్మన్ కాలా, లింగ, బర్మన్ ఖుర్ద్ గ్రామాల్లో మద్య నిషేధం విధిస్తున్నట్లు సీఎం మోహన్ యాదవ్ స్పష్టం చేశారు. మహేశ్వరంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం మోహన్ యాదవ్ తెలిపారు. ఈ సమావేశంలో మద్యపాన నిషేధంపై నిర్ణయం తీసుకున్న తర్వాత ఈ నిర్ణయాన్ని సీఎం ప్రకటించారు. ఈ సమావేశం




గురించి సీఎం మీడియాతో మాట్లాడుతూ.. మద్య నిషేధ నిర్ణయాన్ని వివరిస్తూ.. అయా నగరాలు లేదా గ్రామ పంచాయతీల్లో మద్యం షాపులను మూసివేయాలని నిర్ణయించిన చోట వాటి స్థానంలో ఇతర షాపులు తెరవబోమని చెప్పారు. శాశ్వతంగా మూసివేయడం జరుగుతుందన్నారు. మద్య నిషేధం ప్రకటించిన చాలా ప్రదేశాలు మత స్థలాలు అని సీఎం అన్నారు. నర్మదా నది ఒడ్డుకు ఇరువైపులా 5 కిలోమీటర్ల విస్తీర్ణంలో మద్యపాన నిషేధం, మునుపటి విధానాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూ దానిని కొనసాగిస్తామన్నారు. ఈ విధానంలో ఎలాంటి మార్పు ఉండదన్న సీఎం.. క్రమంగా రాష్ట్రాలు నిషేధం వైపు వెళ్లాలని నిర్ణయించుకున్నామని తెలిపారు.

## 76వ గణతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు..

# భారత్‌లో 3 రోజుల పర్యటన

**న్యూఢిల్లీ :** ఆదివారం జరిగే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ క్రమంలో ఆయన గురువారం రాత్రికి భారత్‌కి వచ్చారు. ఇండోనేషియా దేశాధినేత భారత్ పర్యటనకు రావడం ఇదే తొలిసారి. ఇతర అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా సుబియాంటో ముఖ్య అతిథిగా గణతంత్ర దినోత్సవ వేడులకల్లో హాజరుకానున్నారు. ఇండోనేషియా అధ్యక్షుడి సుబియాంటోకి కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గెరిటా విమానాశ్రయంలో స్వాగతం పలికారు. మొదటి పర్యటనలో భాగంగా న్యూ ఢిల్లీకి చేరుకున్నందుకు సుబియాంటోకి హృదయపూర్వక స్వాగతం అంటూ %వీజూా% ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ పర్యటన భారత్-ఇండోనేషియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు. మొత్తం మూడు రోజుల పర్యటనతో సుబియానాటో.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో వరుస సమావేశాలను నిర్వహించనున్నారు. రెండు దేశాలు రాజకీయాలు, రక్షణ, భద్రత, వాణిజ్యంతో సహా పలు రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని సమీక్షించుకోనేందుక పలు కీలక ఒప్పందాలను కుదుర్చుకోవాలని భావిస్తున్నారు. రెండు దేశాల మధ్య అవగాహన ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. అంతేకాకుండా సుబియాంటో పర్యటన సందర్భంగా 3వ సీఈవో ఫోరమ్ కూడా జరగనుంది. ఇక సుబియాంటో.. భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన నాల్గవ ఇండోనేషియా అధ్యక్షుడు. 1950లో జరిగిన భారత తొలి గణతంత్ర వేడుకలకు ఇండోనేషియా తొలి అధ్యక్షుడు సుకర్ణో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇండోనేషియా నుండి 352 మంది సభ్యులతో కూడిన కవాతు, బ్యాండ్ బృందం ఇక్కడ



జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొననుంది. ఇండోనేషియా కవాతు, బ్యాండ్ బృందం విదేశాల్లో జాతీయ దినోత్సవ పరేడ్‌లో పాల్గొనడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ప్రధాని మోదీ 2018లో ఇండోనేషియాకు వెళ్లారు. ఆ సమయంలో భారత్-ఇండోనేషియా సంబంధాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి చేరుకున్నాయి. జనవరి 24న సాయంత్రం 4:00 గంటలకు తాజ్ మహల్ హోటల్‌లో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో భేటీ. జనవరి 25న, ఉదయం 10:00 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ఉత్సవ రిసెప్షన్‌లో పాల్గొంటారు. ఆ తర్వాత రాజ్‌ఘాట్‌లో పుష్పగుచ్ఛం ఉంచుతారు. అదే రోజు మధ్యాహ్నం 12:00 గంటలకు హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్ర మోదీతో ఆయన సమావేశం కానున్నారు. ఇందులో అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు), పత్రికా ప్రకటనలు ఉంటాయి. సాయంత్రం 4:00 గంటలకు తాజ్ మహల్ హోటల్‌లో ఉపాధ్యక్షుడు జగదీప్ ధన్‌ఖర్‌తో సమావేశమవుతారు. రాత్రి 7:00 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అవుతారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు ముఖ్య అతిథిగా హాజరవుతారు. మధ్యాహ్నం తర్వాత రాష్ట్రపతి భవన్‌లో అధ్యక్షుడు ముర్ము ఏర్పాటు చేసిన 'ఎట్ హోమ్' రిసెప్షన్‌లో పాల్గొంటారు. సాయంత్రం 5:30 గంటలకు ఆయన ఇండోనేషియాకు తిరిగి బయలుదేరతారు.

## మహారాష్ట్రలో భారీ పేలుడు ఐదుగురి మృతి..



మహారాష్ట్రలో భారీ పేలుడు సంభవించింది. భండార జిల్లాలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో పేలుడు జరిగింది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు దాటికి ఫ్యాక్టరీ పైకప్పు కుప్పకూలిపోయింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. నాగ్ పూర్ డిఫెన్స్ పిఆర్వో ఈ పేలుడు ఘటనపై అధికారిక ప్రకటన చేశారు. పేలుడుకు గల కారణాలపై విచారణ జరుపుతున్నట్లు చెప్పారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ కావడంతో తీవ్రత ఎక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో ఫ్యాక్టరీలోచాలా మంది చిక్కుకుపోయారు. అందులో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారికి మెరుగైన చికిత్స అందించాలని భండార జిల్లా కలెక్టర్ సంజయ్ కోల్టే డాక్టర్లను ఆదేశించారు.ఇప్పటివరకు మొత్తం పద్నాలుగు మందిని రక్షించినట్లు కలెక్టర్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10:30 గంటల ప్రాంతంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఐదుగురు వర్కర్లు చనిపోయారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పేలుడు శబ్దం దాదాపు 5 కిలోమీటర్ల దూరం వినిపించిందని చెప్పారు. భారీగా పొగ, మంటలు ఎగిసిపడుతున్నాయి. ఈ దృశ్యాలను దూరాన ఉన్న కొందరు తమ కెమెరాల్లో బంధించారు. కాగా భండారాలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో పేలుడు ఘటనపై మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోలే స్పందిస్తూ.. "ఇది మోదీ ప్రభుత్వ వైఫల్యం" అని అన్నారు.

## పాల ధరలను తగ్గించిన అమూల్



దేశంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తి సంస్థ 'అమూల్' కీలక నిర్ణయం తీసుకుంది. దేశ వ్యాప్తంగా పాల ధరలను తగ్గించింది. ఈ విషయాన్ని గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ జయేన్ మెహతా శుక్రవారం ప్రకటించారు. అమూల్ గోల్డ్, అమూల్ తాజా, అమూల్ టీ స్పెషల్ పాలపై రూ.1 చెప్పున తగ్గించినట్లు వెల్లడించారు. ఈ తగ్గింపు లీటర్ ప్యాక్‌కు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. తాజా నిర్ణయంతో లీటర్ అమూల్ గోల్డ్ పాల ధర రూ.66 నుంచి రూ.65కి తగ్గింది. అమూల్ టీ స్పెషల్ మిల్క్ లీటర్ ప్యాకెట్ ధర రూ.62 నుంచి రూ.61కి, అమూల్ తాజా పాల ధర లీటరుకు రూ.54 నుంచి రూ.53కి తగ్గింది. ఇన్ని రోజులూ అధిక పాల ధరలతో ఇబ్బంది పడుతున్న వినియోగదారులకు.. తాజా నిర్ణయంతో కాస్త ఊరట లభించినట్లైంది. కొత్త ధరలు వెంటనే అమల్లోకి వస్తాయని సంస్థ ప్రకటించింది. కాగా, అమూల్ చివరిసారిగా గతేడాది జూన్‌లో పాల ధరలను లీటరుకు రూ.2 పెంచిన విషయం తెలిసిందే.

## జైల్లో ఉన్నప్పుడు నాకు సీఎం పదవి ఆఫర్ చేశారు.. బీజేపీపై సిసోడియా సంచలన ఆరోపణలు




భారతీయ జనతాపార్టీపై ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను తీహార్ జైల్లో ఉన్న సమయంలో బీజేపీ తనకు ముఖ్యమంత్రి పదవి ఆఫర్ చేసిందని ఆరోపించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఓ జాతీయ మీడియాతో సిసోడియా మాట్లాడుతూ.. జైల్లో తాను ఇబ్బందులు పడుతున్న విషయం బీజేపీకి అర్థమైందన్నారు. దానికి తోడు తన భార్య అనారోగ్యం బారినపడటం, కుమారుడు చదువుకుంటున్నాడని తెలిసి వాళ్లు తనకు బీజేపీలో చేరాలంటూ ఆఫర్ ఇచ్చినట్లు చెప్పారు. అలా చేస్తే ఆప్ కూటమిని విచ్ఛిన్నం చేస్తామని, ఆ తర్వాత తనను సీఎంను చేస్తామని బీజేపీ నేతలు చెప్పినట్లు సిసోడియా వివరించారు. దీనికి అంగీకరించకుంటే సుదీర్ఘకాలంపాటు జైల్లోనే ఉండాల్సి వస్తుందని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. 'కేజ్రీవాల్‌ను వదిలెయ్.. లేదంటే జైల్లోనే మగ్గిపో..' అంటూ అల్టిమేటం జారీ చేశారని సిసోడియా ఆరోపించారు. ఇతర పార్టీల నేతలను కొనుగోలు చేయడమే బీజేపీ విధానమని ఈ సందర్భంగా సిసోడియా ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రజల అవసరాలతో వారికి ఎటాంటి పట్టింపులూ ఉండవని వ్యాఖ్యానించారు. కేవలం అధికారం కోసమే ఆరాటపడుతున్నారన్నారు. వారి మాట వినకుంటే తప్పుడు కేసులతో జైలుకు పంపుతారని దుయ్యబట్టారు. కాగా, ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సిసోడియా 2023లో అరెస్టైన విషయం తెలిసిందే. దాదాపు 17 నెలల పాటు ఆయన తీహార్ జైల్లో ఉండాల్సి వచ్చింది. గతేడాది సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో బయటకు వచ్చారు. ఇక వచ్చే నెల 5న ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సిసోడియా జాంగ్‌పురా నుంచి పోటీ చేస్తున్నారు.

## మూడు పాఠశాలలకు బాంబు బెదిరింపులు.. భయాందోళనలో విద్యార్థులు




దేశంలో బాంబు బెదిరింపులు మరోసారి కలకలం రేపుతున్నాయి. రెండు రోజుల క్రితం తమిళనాడులోని రెండు పాఠశాలలకు, నిన్న ముంబైలోని ఓ పాఠశాలకు ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా గుజరాత్ రాష్ట్రంలోని మూడు పాఠశాలలకు బెదిరింపులు వచ్చాయి. వడోదరలోని నవరచన స్కూల్ సహా మొత్తం మూడు పాఠశాలలకు శుక్రవారం ఉదయం ఈ బెదిరింపులు వచ్చాయి. దుండగులు ఈమెయిల్ ద్వారా ఈ బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ బెదిరింపు మెయిల్‌తో అప్రమత్తమైన ఆయా పాఠశాలల యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు పాఠశాలల్లోని విద్యార్థులను, సిబ్బందిని వెంటనే బయటకు పంపించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాల సాయంతో ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ కనిపించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న వడోదర పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

# గ్రామ సభల్లో మర్లబడుతున్న తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి

నాగరాజు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం బాధాకరం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు లేదని ములుగు జిల్లా బుట్టాయిగూడెంలో కుమ్మరి నాగయ్య అనే దళిత రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడటం మనస్సు కలిచివేసింది. గ్రామ సభల్లో జరుగుతున్న ఇలాంటి వరుస ఘటనలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. తన చావుతోనైనా అర్హులైన పేదలకు పథకాలు ఇవ్వాలని అధికారులకు చెబుతూ పురుగుల మందు తాగి, ఆసుపత్రి పాలైన ఆ రైతన్న దుస్థితికి ప్రభుత్వమే కారణం అని హరీశ్‌రావు మండిపడ్డారు.

**పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే..**

పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే యావతో, ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా, లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరపకుండా, జాబితాను విడుదల చేయడంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. దీంతో పాటు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలకే పథకాలు అంటూ బాహాటంగా ప్రకటించడంతో గ్రామ సభల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పట్ల ప్రజల్లో ఆందళన మొదలైంది. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు ఈనెల 26వ తేదీన ప్రారంభిస్తున్నట్లు ప్రచారం చేసుకుంటూ, మరోవైపు గ్రామ సభల్లో విడుదల చేసిన జాబితా ఫైనల్ కాదని సాక్షాత్తూ ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి చెప్పడం హాస్యాస్పదం. అలాంటప్పుడు నాలుగు రోజుల పరిమితి పెట్టి గ్రామ సభలు నిర్వహించడంలో ఆంతర్యం ఏమిటి? గ్రామ సభల్లో విడుదల



చేస్తున్న అర్హుల జాబితాకు ఉన్న విలువ ఏంది? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

**జనవరి 26న మరో మోసానికి సిద్ధమైంది..**

400 రోజుల పాటు అన్ని వర్గాల ప్రజలను విజయవంతంగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, చారిత్రక గణతంత్ర దినోత్సవం అయిన జనవరి 26న మరో మోసానికి సిద్ధమైంది. దరఖాస్తుల పేరిట ఇంకెన్ని సార్లు ప్రజలను మోసం చేస్తారు రేవంత్ రెడ్డి? మీ సేవలో దరఖాస్తులు చేసుకున్నరు. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్నరు. కుల గణనలో వివరాలు తీసుకున్నరు. ఇప్పుడు గ్రామ సభల పేరిట మరో కొత్త డ్రామా చేస్తున్నరు. మల్లా దరఖాస్తులు తీసుకుంటున్నరు. Apply Apply But No Reply% అన్నట్లుంది మీ కాంగ్రెస్ ప్రభుత్వం తీరు అని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు.

**దరఖాస్తుల పేరిట దగా..**

సంక్షేమ పథకాలు పేదలకు అందించాలనే ఆలోచన కంటే, కోతలు పెట్టి ఎలా అందకుండా చేయలన్న దానిపైనే కాంగ్రెస్ దృష్టి ఉంది. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలు పేదలకు అందించాలనే చిత్తశుద్ధి ఉంటే, గ్రామ సభల పేరిట ఎందుకు ఇంత డ్రామా? ఐటీలో మేటిగా ఉన్న తెలంగాణలో ప్రజలు పనులు వదులుకొని, రోజుల పాటు గ్రామ సభల్లో నిరీక్షించాల్సిన అవసరం ఏం వచ్చింది. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలనుకుంటే టెక్నాలజీని ఎందుకు వినియోగించడం లేదు. దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్ప, ఏడాది పాలనలో మీరు చేసిందేముంది. గ్రామ సభల సాక్షిగా తిరగబడుతున్న జనం, ఎక్కడిక్కడ నిలదీస్తున్న దృశ్యాలు.. మీ పాలన వైఫల్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పాలిట అభయహస్తం కాదు, భస్మాసుర హస్తం అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

**రాష్ట్ర ప్రజలారా.. ఆత్మహత్యలు పరిష్కారం కాదు..**

రాష్ట్ర ప్రజలారా.. ఆత్మహత్యలు పరిష్కారం కాదు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ పార్టీపై కొట్లాడుదాం. హక్కుగా రావాల్సిన పథకాలను సాధించుకుందాం. బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది. ధైర్యం కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని రాష్ట్ర ప్రజలకు పిలుపునిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ఫలించిన బండి సంజయ్ కృషి

**కరీంనగర్ :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కృషి ఫలించింది. కరీంనగర్ ప్రజలను ఏళ్ల తరబడి వేధిస్తున్న 'డంపింగ్ యార్డ్ ' సమస్యకు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ పర్యటనతో ఎట్టకేలకు పరిష్కారం లభించేలా చేయడంలో సంజయ్ విజయవంతమయ్యారు. డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరిస్తానని, అందుకు ఎంత ఖర్చయినా కేంద్రమే భరిస్తుందని బహిరంగ సభ వేదికగా కేంద్ర మంత్రి హామీ ఇవ్వడంతో కరీంనగర్ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. బండి సంజయ్ చేసిన కృషి వల్లే ఇది సాధ్యమైందని రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు, ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

మరోవైపు కేంద్ర హౌజింగ్ మంత్రిగా ఉన్న కట్టర్ కరీంనగర్ వేదికగా తెలంగాణ రాష్ట్రానికి అధిక సంఖ్యలో ఇండ్లు కేటాయిస్తామని ప్రకటించడం మరో సానుకూల పరిణామం. "ఈ ఏడాది కోటి ఇండ్లను దేశవ్యాప్తంగా నిర్మించాలని కేంద్రం నిర్ణయించింది. అందులో తెలంగాణకు రావాల్సిన వాటా కంటే అధికంగా కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నాం"అని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి చేసిన తాజా ప్రకటన రాష్ట్రంలో ఇండ్లులేని పేదల పాలిట వరంగా మారనుంది. కట్టర్ హామీపట్ల రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మరో మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం సంతోషం వ్యక్తం చేశారు. "గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లను నిర్మించకుండా పేదల పొట్టకొట్టింది. నిలువ నీడ లేకుండా చేసింది. ఫలితంగా రాష్ట్రంలో 65 లక్షల కుటుంబాలకు పైగా ఇండ్లు కావాలని ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్నారు. కేంద్రం అధికంగా ఇండ్లను మంజూరు చేస్తే



పేదలకు గూడు లభిస్తుంది"అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి కరీంనగర్ బహిరంగ సభా వేదికగా పేర్కొన్నారు.

కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ను కరీంనగర్ తీసుకురావడంలో, హామీలు ఇప్పించడంలో స్థానిక ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. కరీంనగర్ లో ఏళ్ల తరబడి వేధిస్తున్న" డంపింగ్ యార్డ్" సమస్యకు ఎట్లాగైనా పరిష్కరించాలని కంకణం కట్టుకున్న బండి సంజయ్ కుమార్ కొద్దిరోజుల క్రితమే ఈ విషయాన్ని మనోహర్ లాల్ కట్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కరీంనగర్ డంపింగ్ యార్డ్ ద్వారా దాదాపు 10 డివిజన్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, అనేక రోగాలతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించడం ద్వారా కరీంనగర్ ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. బండి వినతిపట్ల ఆనాడే మనోహర్ లాల్ కట్టర్ సానుకూలంగా స్పందించారు. తాజాగా నేడు కరీంనగర్ బహిరంగ సభా వేదికగా 'డంప్ యార్డ్' సమస్యను పరిష్కరిస్తామని, అందుకు ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధమని హామీ ఇవ్వడంతో బీజేపీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఇంకోవైపు కరీంనగర్ అభివృద్ధి విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కూడా సంజయ్ తో కలిసిరావడం కరీంనగర్ ప్రజలతో పాటు రాష్ట్ర రాజకీయాల్లోనే చర్చనీయాంశమైంది. జెండా, ఎజెండాలు వేరైనా కరీంనగర్ అభివృద్ధి విషయంలో తమది ఒకే మాట అని, కరీంనగర్ అభివృద్ధే తమకు ప్రధాన ఎజెండా అని ఈ సభా వేదికంగా ముగ్గురు నేతలు చెప్పడం విశేషం. రాజకీయ వైషమ్యాలను పక్కనపెట్టి ప్రజా సమస్యలపై కలిసి రావడం శుభ పరిణామమని, ఈ విషయంలో బండి సంజయ్ తీసుకున్న చొరవ అభినందనీయమని కరీంనగర్ లోని మేధావులు, విద్యావేత్తలు వ్యాఖ్యానిస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఒక పార్టీపై ఇంకో పార్టీ నేతలు చిర్రుబుర్రులాడుతూ, కొట్లాడుకుంటున్న ఈ తరుణంలో కరీంనగర్ రాజకీయాలు ఆదర్శంగా నిలుస్తాయనడంలో సందేహం లేదని రాజకీయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# తెలంగాణలో పెట్టుబడులు

-మొదటిపేజీ తరువాయి

పెట్టుబడి పెడుతుంది. దీని ద్వారా 3,600 మందికి ఉపాధి లభిస్తుంది.

ఏూచి సంస్థ మానవ రహిత ఏరియల్ సిస్టం తయారీ యూనిట్ నెలకొల్పనుంది. రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్పత్తులను తయారుచేస్తుంది.. ఈ ప్రాజెక్టు తెలంగాణ అభివృద్ధిలో కీ రోల్ ప్లే చేస్తుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ కంపెనీ 800 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. 200 మందికి ఉద్యోగాలు అందిస్తుంది. స్కై రూట్ ఏరో స్పేస్ అనే సంస్థ తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ లను తయారు చేయనుంది. ఇంటిగ్రేషన్, టెస్టింగ్ యూనిట్ కోసం 500 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. మేఘా(కంపెనీ మూడు కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. 2,160 మెగా వాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్టును నిర్మించనుంది. అనంతగిరిలో వరల్డ్ క్లాసు లగ్జరీ వెల్నెస్ రిసార్టును నిర్మించనుంది 15వేల కోట్ల పెట్టుబడులను పెట్టడం ద్వారా 5,250 మందికి ఉపాధి కల్పిస్తుంది. ఊఅఒ కంపెనీ హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. దీనిద్వారా 5000 మందికి ఉపాధి లభిస్తుంది. విప్రో కంపెనీ గోపనపల్లి క్యాంపస్ లో కొత్త ఐటీ సెంటర్ ఏర్పాటు చేస్తుంది. దీని ద్వారా 5,000 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇన్ఫోసిస్ పోచారంలో క్యాంపస్ ను విస్తరించనుంది. 750 కోట్లు పెట్టుబడులు పెడుతుంది. దీని ద్వారా 17,000 మందికి ఉద్యోగాలు కల్పిస్తుందికామారెడ్డి జిల్లాలో యూనిలీవర్ కంపెనీ పామాయిల్ ఫ్యాక్టరీ రిఫైనింగ్ యూనిట్ ను ఏర్పాటు చేస్తుంది. బాటిల్ క్యాప్ లను ఉత్పత్తి చేస్తుంది. ఈ కొత్త తయారీ యూనిట్ ద్వారా 1000 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్.. ఈ కంపెనీ హైదరాబాదులో అత్యధిక డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తుంది. మూడువేల మెగా వాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ ను నిర్మిస్తుంది. 15వేల కోట్లను దశలవారీగా పెట్టుబడులుగా

TELANGANA RISING

పెడుతుంది.. వేలాది మందికి ఈ కంపెనీ ఉద్యోగాలు ఇస్తుంది. ఉర్సా క్లస్టర్స్: ఈ కంపెనీ అమెరికన్ చెందింది. ఇది అత్యాధునిక ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్ ను ఏర్పాటు చేయనుంది. 5000 కోట్లను పెట్టుబడులుగా పెడుతుంది..బ్లాక్ స్టోన్: ఈ కంపెనీ ప్రపంచ అగ్రగామి సంస్థగా ఉంది.. ఇది 150 మెగా వాట్ల డేటా సెంటర్ ను ఏర్పాటు చేయనుంది..4,500 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. ఈ కంపెనీ వేలాది మందికి ఉపాధి కల్పిస్తుందిఅక్షత్ గ్రీన్ టెక్: ఈ కంపెనీ అత్యధిక సోలార్ సెల్స్, మాడ్యూల్స్ తయారు చేస్తుంది. దీనికోసం 7000 కోట్లను పెట్టుబడులుగా పెడుతోంది.

ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్: ఈ కంపెనీ ఆరోగ్య సంరక్షణలో పేరుపొందింది.. ఇది 800 మందికి ఉద్యోగాలు అందించేలాగా హైదరాబాదులో కొత్త కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తోంది. సుహానా మసాలా: సంగారెడ్డిలో ప్రస్తుతం సుహాన ప్లాంట్ ఉంది. దీని పక్కనే ఎక్స్ లెన్స్ సెంటర్ ను ఏర్పాటు చేయనుంది.

**మరీ ఏపీలో..**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ఐటీ కార్యదర్శి జయేష్ రంజన్ వెళ్లినట్టుగానే.. చంద్రబాబు, నారా లోకేష్, ఇతర అధికారులు దావోస్ వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ కో కంపెనీతో ఒప్పందం మినహా.. మిగతా కంపెనీలతో ఎం ఓ యు లు, పెట్టుబడులు కుదుర్చుకున్నట్టు కనిపిస్తోంది. ఒకవేళ ఈ ప్రశ్నను గనుక టిడిపి లేదా దాని అనుకూల మీడియాను వేస్తే.. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులు కేవలం కనెక్టింగ్ ప్లాట్ ఫారం లాగానే ఉపయోగపడతాయి. అంతే తప్ప అక్కడే అన్ని కుదిరిపోవాలని లేదు. గతంలో మాత్రం దావోస్ విజయాలంటూ టిడిపి అనుకూల మీడియా ఊదరగొట్టింది. మరి ఇప్పుడు పెట్టుబడులు రాకపోవడానికి జగన్ నీచ విధానాలు.. నికృష్ట పరిపాలనే కారణమని ఆల్రెడీ మొదలుపెట్టారు. లోకేష్ ఆల్రెడీ అదే తిరుగా మాట్లాడుతున్నాడు. అధికారంలోకి జగన్ మరోసారి రాదని చెబితే తప్ప కార్పొరేటర్లు పెట్టుబడులు పెట్టరని అంటున్నాడు.. కనీసం ప్రచారం కోసమేనా చంద్రబాబు నాలుగు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని చెబితే మీడియా ఎలాగూ డబ్బాలు కొడుతుంది కదా..తెలంగాణ ను కెసిఆర్ మస్తు అభివృద్ధి చేశాడు.. అందువల్లే ఈ స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయి. కోట్లకు కోట్లను కార్పొరేటర్లు కుమ్మరిస్తున్నారని గులాబీ నాయకులు.. గులాబీ అనుకూల మీడియా ఇంకా ప్రచారం మొదలుపెట్టలేదనుకుంటా..

## 2019లోనే లోపాలను గుర్తించాం

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. ఈ కారణంగానే ప్రాజెక్టు బ్లాకులు కుంగినట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. నీరు నిల్వ చేసిన మొదటి సీజన్ తరువాతే మేడిగడ్డ ఆనకట్టలో సమస్యలు తలెత్తాయని ఎల్ అండ్ టీ ప్రతినిధులు.. కమిషన్‌కు తెలిపారు. సమస్యలు పరిష్కరించేందుకు తగిన డిజైన్స్ ఇవ్వాలని నీటిపారుదల శాఖను కోరామన్నారు. నాలుగేళ్లు అయినా నీటిపారుదల శాఖ నుంచి ఎలాంటి స్పందన రాలేదన్నారు. 2019 లోనే లోపాలను పరిష్కరించి ఉంటే మేడిగడ్డ ఆనకట్టకు ఇంత ప్రమాదం వాటిల్లేది కాదని ఎల్ అండ్ ప్రతినిధులు చెప్పారు. ప్రారంభం నుంచి కుంగే వరకు ఆనకట్ట ఎప్పుడూ ఖాళీగా లేదని పేర్కొన్నారు. సమస్యలు కొనసాగుతూనే వచ్చి ఆ ప్రభావం ఏడో బ్లాక్‌పై పడి ఉండవచ్చన్న ఎల్ అండ్ టి ప్రతినిధులు చెప్పారు. ఇక మేడిగడ్డ ఆనకట్ట నిర్మాణంలో ఎలాంటి సబ్ కాంట్రాక్టులు ఇవ్వలేదని ఎల్ అండ్ టీ ప్రతినిధులు.. కాళేశ్వరం కమిషన్‌కు తెలిపారు. కాఫర్ డ్యామ్‌కి సంబంధించి ఎలాంటి అనదపు డబ్బులు ప్రభుత్వం చెల్లించలేదన్నారు. ఆనకట్ట పూర్తి అయినట్లు ధృవీకరణ పత్రం కూడా ఇచ్చారని.. డిఫెక్ట్ లయబిలిటీ గడువు కూడా పూర్తి అయ్యిందని ఎల్ అండ్ టీ ప్రతినిధులు తెలిపారు. అయితే, కుంగిన బ్లాక్‌ను రిపేర్ చేయొచ్చా అని కమిషన్ ప్రశ్నించగా.. విభిన్న సమాధానాలు చెప్పారు ఎల్ అండ్ టి ప్రతినిధులు.

## ఎన్టీఆర్ రాజకీయాల్లో పెనుమార్పులు తెచ్చారు

-మొదటిపేజీ తరువాయి

బీసీల అభ్యున్నతికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. కర్పూరీ ఠాకూర్ విద్యార్థి దశ నుంచే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. మాతృభాషను పరిరక్షించుకునేలా హిందీ భాష ప్రోత్సాహానికి విశేష కృషి చేశారన్నారు. 70వ దశకంలో దేశంలో ఇందిరా గాంధీ పాలనకు వ్యతిరేకంగా జనతా పార్టీ ద్వారా నిశ్శబ్ద విప్లవం వచ్చిందన్నారు. ఆ ఉద్యమంలో కర్పూరీ ఠాకూర్‌ది కీలక పాత్ర అన్నారు. బీహార్‌లో మద్యపాన నిషేధం తీసుకువచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే నెహ్రూ కుటుంబం అన్నట్లుగా తయారైందని, భారతరత్న వంటి అత్యున్నత పురస్కారాలు కూడా ఆ కుటుంబానికే ఇచ్చుకున్నారని విమర్శించారు. దేశంలో నెహ్రూ కుటుంబం తప్ప మరెవరూ పాలన చేయకూడదని భావించారని, ఆ ఉద్దేశంతోనే అంబేద్కర్‌ను ఎన్నికల్లో ఓడించారని ఆరోపించారు. అంబేద్కర్ ఆలోచనలకు విరుద్ధంగా, రాజ్యాంగానికి విరుద్ధంగా కాంగ్రెస్ పాలన చేసిందని విమర్శించారు.

**తెలంగాణ కంపెనీలనే దావోస్ కి తీసుకెళ్లి ఒప్పందాలు చేసుకున్నారు**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. తెలంగాణ కంపెనీలనే దావోస్ కు తీసుకెళ్లి అక్కడ ఎంవోయూలు చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ విధానం తనకు ఏమీ అర్థం కాలేదని అన్నారు. విదేశాలు, ఇతర రాష్ట్రాల నుంచి పెట్టుబడులు రావాలని చెప్పారు. దావోస్ లో చేసుకున్న ఒప్పందాలు కేవలం పేపర్లకే పరిమితం కాకూడదని... క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభం కావాలని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొందరు వ్యాపారవేత్తలపై పక్షపాతం చూపిందని... ఈ ప్రభుత్వం అందరినీ వేధిస్తోందని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వేధించని పారిశ్రామికవేత్త ఒక్కరు కూడా లేరని అన్నారు. మరోవైపు, దావోస్ పర్యటనను ముగించుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఈ ఉదయం హైదరాబాద్ కు చేరుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల్లో మేఘా కంపెనీ ఒప్పందం కూడా ఉండటం విమర్శలకు దారితీసింది.

## పార్టీలో సమస్యలపై కమిటీ

-మొదటిపేజీ తరువాయి



ఒకటన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో పాత కొత్త ఇబ్బందులు ఉన్నాయన్నారు. అలాగే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడిన అంశాలను కూడా పరిశీలిస్తున్నామన్నారు. కమిటీ పరిశీలన తర్వాత సరైన నిర్ణయం తీసుకుంటామని పీసీసీ చీఫ్ వెల్లడించారు.

**కేటీఆర్‌కు సవాల్..**

పెట్టబడులపై ఎప్పుడంటే అప్పుడు చర్చకు సిద్ధం అంటూ మాజీ మంత్రి కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. సీఎం దావోస్ పర్యటన తెలంగాణకు ధమాకా అన్నారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణలో ఒక చరిత్ర నెలకొందన్నారు. కాంగ్రెస్ ఉంటేనే పెట్టుబడులు వస్తాయని మరోసారి నిరూపితమైందని తెలిపారు. విదేశీ పెట్టుబడిదారులకు కాంగ్రెస్‌పై నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ జవాబుదారీతనంపై పెట్టుబడిదారులకు నమ్మకం ఉందన్నారు. రైజింగ్ 2050 నినాదం గేమ్ చెంజర్‌గా మారిందన్నారు. తనకి తాను సుపర్ స్టార్‌గా చెప్పుకునే కేటీఆర్ పదేండ్లలో ఎన్ని పెట్టుబడులు తెచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్ల కాలంలో 27 వేల కోట్లు మాత్రమే పెట్టుబడులు తెచ్చారని అన్నారు. కేసీఆర్‌కు విజన్ లేకపోవడం వల్లే రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు.

దావోస్ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 50 వేల నుంచి 75 వేల ఉద్యోగాలు లభించే అవకాశముందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ గత పదేళ్లలో రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పెద్దగా తెచ్చిన పెట్టుబడులు లేవన్నారు. అభివృద్ధి, పెట్టుబడులపై బీఆర్ఎస్ ఓసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. దావోస్‌లో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లడం వల్ల పెట్టుబడులపై నమ్మకం కుదిరిందన్నారు. తెలంగాణ పెవిలియన్ రద్దీగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వచ్చాయన్నారు. తమని విమర్శించే ప్రతిపక్షాలు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ప్రజలను మభ్యపెట్టడం, ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వడమే బీఆర్ఎస్ పని అని విమర్శించారు. గత ప్రభుత్వ పాలన కారణంగా నెలకు ఆరున్నర వేల కోట్ల రూపాయల వడ్డీని కడుతున్నట్లు చెప్పారు. మంచి జరుగుతుంటే ప్రశంసించడం నేర్చుకోవాలని ప్రతిపక్షానికి హితవు పలికారు.

## ఎస్పీ ఎక్కడ.. కలెక్టర్, పోలీసులపై పొంగులేటి ఫైర్



**కరీంనగర్ :** కరీంనగర్ పర్యటనలో పోలీసులపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పదే పదే తోసివేయడంపై అధికారుల తీరుపై మండిపడ్డారు. కలెక్టర్‌పైన పొంగులేటి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వాట్ ఆర్ యూ డూయింగ్.. వాట్ ఈజ్ దిస్ నాన్ సెన్స్ అంటూ తీవ్రంగా ఆగ్రహించారు. ఎస్పీ ఎక్కడ అంటూ సీరియస్ అయ్యారు. కరీంనగర్‌లో కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ పర్యటన సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కాగా.. కరీంనగర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ జిల్లాకు చేరుకున్నారు. ఈరోజు ఉదయం హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కేంద్రమంత్రికి రాష్ట్ర మంత్రులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో కరీంనగర్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రమంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. కరీంనగర్‌లో 24 గంటల తాగునీరు, మల్టీ పర్పస్ పార్క్‌ను కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, బండి సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రులు ప్రారంభించారు. అనంతరం బైపాస్ రోడ్‌లో డంప్ యార్డ్‌ను సందర్శించనున్న కేంద్రమంత్రి కట్టర్.. అక్కడి నుంచి హౌజింగ్ బోర్డు కాలనీలో జరిగే బహిరంగ సభలో పాల్గొననున్నారు.

## సంపాదకీయం

# కాలగర్భంలోకి శాతవాహనుల ఘనత

అవిభక్త కరీంనగర్ జిల్లాకు 50 వేల సంవత్సరాలకు పూర్వపు చరిత్ర ఉంది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనుల మొట్ట మొదటి రాజవంశం, ఆదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతమో అనుకుంటే కాదని, అంతకు ముందే వీరు ఆంధ్రులని, కరీంనగర్ జిల్లానే వారి మూలపురుషులకు ఆవాస స్థానమని, చారిత్రక పరిశోధనలు స్పష్టం చేశాయి. శాతవాహన వంశానికి మూలపురుషుడు అని భావింపబడే శ్రీముఖుడు కోటి లింగాలను రాజధానిగా చేసుకుని పాలించాడని స్పష్టం అయినాక, ఆయన నాణేలు కోటిలింగాలలో లభ్యమైనాక చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. నాటి జిల్లా కేంద్రమైన కరీంనగర్ కు 65 కి.మీ.ల, నేటి జిల్లా కేంద్రమైన జగిత్యాలకు 27కి.మీల, ధర్మపురి క్షేత్రానికి 19 కి.మీ.ల దూరాన వెల్లటూరు మండలంలోని గోదావరి, పెద్దవాగు సంగమ స్థాన మందుగల కోటిలింగాలలోని పుట్ట కోటగోడలు (పూర్వపు కోటలు) ఆంధ్రదేశ పాలకులైన శాతవాహనుల తొలి రాజులకు ఆటపట్టయినవి. ఆంధ్రుల తొలిరాజుగా పురాణాలలో వర్ణించబడిన శ్రీముఖ చక్రవర్తి నాణాలను, కప్పారావు పేట సమీపాన, ధర్మపురి వాస్తవ్యులు ప్రముఖ చారిత్రక పరిశోధకులు, పురావస్తు శాఖలో ఎవి ట్రాఫిక్ అని సెంటు (శాసన వ్యాఖ్యాత)గా పనిచేస్తూ మరణించిన సంగనభట్ల నరహరిశర్మ సేకరించి, పురావస్తు శాఖకు అప్పగించడంతో, ఈ ప్రాంత ప్రాశస్త్యం వెలుగు చూడగలిగింది. శాతవాహన కాలానంతర మైనట్టి వారికి ఉద్యోగ చెందిన 'మహా తలవర, మహాసేనాధిపతి పతిస' ఆను నాణెములు ఇచ్చట లభించినవి. విదిశా నగరమును కేంద్రముగా ఏలిన చివరి శుంగ రాజుల నాణెములు లభింపగా, వాటిపై బ్రాహ్మీ లిపిలో "రజోగో బదస, రజో సమగోపస" అని వ్రాసి ఉన్నవి. శుంగుల అనంతరం మగధను ఏలారని పురాణాలలో పేర్కొనిన కాణ్వరాజుల నాణెములు కూడా లభించాయి. వీటి ఆధారంగా పురాణములందు పేర్కొన్నట్లు, మగధ రాజ్యమును మౌర్యుల అనంతరం శృంగులు, కాణ్వులు పిదప ఆంధ్రులు వరుసగా పాలించినట్లు తార్కాణం ఇచ్చుచున్నదని పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ పుచ్చా వాసుదేవ పరబ్రహ్మ శాస్త్రీ సోదాహరణంగా నిరూపిం చారు. వీటిలో కొన్ని కోటిలింగాల పొలములలో బ్రాహ్మీ లిపి లోని శిలా ఫలకాలు వెలుగు చూశాయి. ఇచట లభించినట్లు అపు రూప నాణెములు వేరెచ్చటా లభించని కారణంగా , కోటిలింగాల శాతవాహ నుల తొలి రాజధాని అని, పరిసర ప్రాంత కేంద్ర స్థానమని స్పష్టమైంది. కోటిలింగాలలోనే నరహరిశర్మ పంచమార్క్ నాణేలు, ఇతర అపు రూప నాణేలు సేకరించి పురావస్తు శాఖకు హస్తగతం చేశారు. వానిలో "రజో శాతవాహ , రజో సాతకం నిస" అని బ్రాహ్మీ లిపిలో వ్రాయ బడింది. లిపి ప్రకారం శ్రీముఖుని కన్నా ఇవి ప్రాచీనమైనవి. సహజంగా ఉండవలసిన ఉజ్జయిని చిహ్నం వీటిలో లేదని నరహరి పరిశోధనలో పేర్కొన్నాడు. శాతవాహన కాలపు పొరల్లో అనేక శాతవాహన నాణేలు లభించాయి. లభ్యమైన నాణెము లను బట్టి శాతవాహన వంశ మూల పురుషుడైన శాతవాహనుడు ఆంధ్రగోపులను, శబరులను, మహా తలవరులను, తదితర ఆంధ్ర రాజులను ఓడించి శాతవాహన సామ్రాజ్యాన్ని స్థాపించాడు. శాత వాహనులు తొలుత ఆంధ్రుల పాలనలో భాగమై, ఆంధ్ర భృత్యులుగా ఉండి, బలవంతులై సామ్రాజ్య స్థాపనకు పూనుకున్నారని, శ్రీముఖుడు చివరి కాణ్వరాజును అంతమొందించి, స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పరచి, విస్తరించారని జగిత్యాలకు చెందిన ప్రముఖ చారిత్రక పరిశోధకులు, రిటైర్ రీడర్ డాక్టర్ జైశెట్టి రమణ య్య కరీంనగర్ చారిత్రక సంస్కృతి గ్రంథంలోని వర్ణించారు. హాల చక్రవర్తి గాథా సప్తశతి లోని గోదా వరి వర్ణన ఆధారంగా, లభ్యమైనట్లు ముఖ నాణాలను బట్టి కోటిలింగాల, శాతవాహనుల బలిష్ట దుర్గమని తెలియుచున్నది. కోటిలింగాల సమీపమున గల గుట్ట జైన మునులకావాస స్థానముగ నుండే దని తెలుస్తున్నది. సమీపాన క్రీ.పూ. రెండవ శతాబ్దపు బౌద్ధ స్తూపం పాపాయిగాం గుట్టపైన ఉండేది. ప్రస్తుతం మధ్య యుగానికి చెందిన దేవాలయం గ్రామంలో ఉంది. రెండు గర్భగృహాలకు ఉమ్మడి మంటపముంది. ప్రతి గర్భగృహంలో అంతరాళం ఉంది. ప్రధానాలయంలో కోటీశ్వరుడు లింగ రూపుడుగా ప్రతిష్ఠితుడు కాగా, దక్షిణ దిశలో ఉత్తర ముఖ గర్భగృహంలో అంతరాళం ఉంది. ప్రధాన ఆలయంలో కోటీశ్వరుడు లింగరూపుడై ఉన్నాడు. ఆలయం చాళుక్య రీతులలో నుండి, గోదా వరి ఒడ్డున అనేక శిల్ప ప్రతిమ లున్నాయి. పురావస్తు శాఖచే త్రవ్వకాలు జరపబడి, పర్యాటకశాఖ గుర్తింపు పొందింది ఈ ప్రదేశం. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాక్చరిత్ర కు నిలువెత్తు నిలువుటద్దంగా నిలిచి, శాతవాహనుల తొలి రాజధానిగా చరిత్ర పుటలకెక్కి, జిల్లా సంతరించుకున్న జిల్లా చరిత్ర గతినే మార్చి, విశేష ప్రాధాన్యత కోటి లింగాల ఒడ్డు, గోదావరి నీటి వల్ల నానాటికీ కోతకు గురవు తున్నది. తవ్వకాలు జరిపితే చారిత్రక సత్యాలెన్నో వెలికి తీయగల చరిత్రకు పూర్వపు గ్రామం, ప్రమాదపుటంచున పయనిస్సున్నది. స్థానికుల, దాతలచేయూత, ధర్మకర్తల మండళ్ళ కృషితో, ప్రత్యేక నిధులను ప్రోగు చేసుకుని దేవస్థానాన్ని అభివృద్ధి పరుచుకుంది. పర్యాటక శాఖ ఈ గ్రామంపై చాలా కాలం చిన్నచూపే చూసింది. గతంలో చాలా సందర్భాలలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రముఖ పర్యాటక స్థలంగా తీర్చిదిద్ద గలమని ఇచ్చిన హామీలు, చేసిన ప్రకటన– నీటిమూటలుగానే మిగిలి పోయాయి. జిల్లాకు చెందిన కేంద్ర, రాష్ట్ర సాయి నాయకులు, ఉన్నతాధికారులు, చారిత్రక విషయాసక్తులైన వ్యక్తులు, రాష్ట్ర చరిత్రలో ప్రధాన ప్రదేశమైన కోటిలింగాలలో ప్రత్యేక అభివృద్ధి పనులు, ప్రాచీన చారిత్రక అవశేషాల సంరక్షణా చర్యలను చేపట్టడంపై, నిర్ణయాత్మక కార్యక్ర మాలను చేపట్టడంలో ఆలసత్వా న్నే ప్రదర్శించారు. ఈ కారణంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాచీన చరిత్రకు సాక్షీభూతంగా నిలిచిన కోటిలింగాల నేడు కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదంలో ఉంది.

శ్రీపాద పాజెక్టు నిర్మాణ చర్యలలో భాగంగా చారిత్రక గ్రామానికి వరద ముప్పు భయభ్రాంతులకు గురి చేస్తున్నది. దీనితో ఈ గ్రామ చరిత్ర పుటల నుంచి కనుమరుగు అయ్యే ప్రమాదమూ లేకపోలేదు. ఈ విషయాన్ని ఆలస్యంగా నైనా గ్రహించిన జిల్లా మేధావివర్గం, కోటిలింగాలను పరిరక్షించే చర్యలు గైకొనాలవి గత ప్రభుత్వానికి విన్నవించింది. రాష్ట్ర రాజధాని నుండి సైతం ఈ అంశంపై అవగాహన కలిగిన దివంగత ప్రభుత్వ సలహాదారు విద్యాసాగర్ రావు, మల్లేపల్లి లక్ష్మయ్య, ఆచార్య జయధీర్ తిరుమల రావు, నిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజిరెడ్డి, ఐకాస కన్వీనర్ కోదండరాం, తెలంగాణ జాగృతి వ్యవస్తాపకులు కవిత, కుర్రా జితేంద్ర బాబు, జైకిషన్, కవి గాయకులు దేశపతి శ్రీనివాస్ లాంటి మేధావులను రప్పించి, కోటిలింగాల పరిస్థితిని ప్రత్యక్షంగా చూపించి, తద్వారా గత ప్రభుత్వం దృష్టి ఆకర్షించి, పరిరక్షిం చే ప్రయత్నం చేసింది. అపురూప నాణేలు లభ్యమైన కోటిలింగాల గ్రామం ఖాళీ అయితే, త్రవ్వకాలకు మరింత సానుకూలత ఉండగలదనే ప్రతిపాదన అందుకున్న రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ చెన్నారెడ్డి అందుకు సానుకూలంగా స్పందించి, కోర్ కమిటీ నిర్ణయాన్ని అనుసరించి తవ్వకాలు జరిపేలా కృషి సల్పగల మని ప్రకటించి నామ మాత్రపు తవ్వకాలు చేపట్టి చేతులెత్తేయడం జరిగింది. శ్రీశైలం ప్రాజెక్టు ముంపుకు గురికాకుండా ఆలంపూర్ లో నిర్మించినట్లు, కోటిలింగాల పరిర క్షణ గోడలు నిర్మించాలనే ప్రతిపా దన చాలా కాలంగా కాగితాలకే పరిమిత మైంది. గతంలో నాటి సంబంధిత మంత్రి పొన్నాల లక్ష్మయ్య వద్ద ప్రతిపాదనలు ఉన్నా, పట్టించు కోలేదు. తెరాస ప్రభుత్వ సంబంధిత కార్యదర్శి వెంకటేశం దర్శించి, తగు చర్యలు తీసుకునేందుకు సానుకూలత వ్యక్తం చేశారు. ఇలా ఉంటే తెరాస ప్రభుత్వంలో నాటి మంత్రి, ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ చొరవ కృషి, కృత నిశ్చయం ఫలితంగా, పర్యాటక శోభను సంతరింప చేయాలనే తపన కారణంగా, 2018 జనవరి 6వ తేదీన నాటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్, చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ ల చేతుల మీదుగా రెండు బోట్లను ప్రారంభించారు. 50 సీట్ల కెపాసిటీతో "శాతకర్ణి", 25 సీట్లు కెపాసిటీ గల "పులోమావి" తో పాటు 4 సీటర్ల స్పీడ్ బోట్ ను ప్రారంభించారు. పర్యాటక సంబంధంగా ఎంతో చేయాల్సి ఉంది. రాష్ట్ర చరిత్రతో విడదీయ రాని సహస్రా బ్దుల సంబంధాన్ని కలిగిన అపు రూప చారిత్రక బంధాన్ని తత్సం బంధ ఆధారాలను పరిరక్షించి, గోదావరి వద్ద రక్షణ గోడ నిర్మిం చి, కోటిలింగాల ఉనికిని కరు మరుగు కాకుండా ఉండగలం దులకు ప్రత్యేక చర్యలు చేపట్టా ల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉన్నాయి.

# భాగ్యనగరంపై పింగళి చెరగని ముద్ర


పింగళి వెంకట రామారెడ్డి. నేటి తరానికి చెందిన చాలా మందికి ఎక్కువగా అపరిచితమైన పేరు. భాగ్యనగరం చిత్రపటంపై చెరగని సంతకం ఆయనది. నిజాం ప్రభువుకు విశ్వాస పాత్రులై, హైదరాబాద్ నగరంపై తనదయిన ముద్ర వేసుకుని, ప్రజలకు అనేక రంగాలలో సహాయ సహకారాలు అందించి ప్రజా శ్రేయస్సే ఏకైక లక్ష్యంగా, అంకిత భావంతో సేవచేసి అపారమైన ప్రేమాభి మానలను చూరగొన్న ప్రజాబంధువు ఆయన. నిజాం రాజుల ఏడు తరాల రాజ్య పాలనలో హైదరాబాదు నగర పోలీసు కమీషనర్ (కొత్వాల్) పదవికి నియమితులైన ప్రప్రథమ హిందువుగా చరిత్రలో మిగిలి పోయారాయన. వెంకట రామారెడ్డి (ఆగష్టు 22, 1869–జనవరి 25, 1953) నిజాం పరిపాలనలో పోలీసు ఉన్నతాధికారి. నిజాం ప్రభువు వద్ద తమకు గల పలుకుబడి వల్ల ఎన్నో సంస్థలను స్థాపించారు. ఎన్నింటికో సాయం అందించారు. విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేశారు. హైదరాబాద్ లో రెడ్డి హాస్టల్ నెలకొల్పారు. ఆయన1869, ఆగష్టు 22 న వనపర్తి జిల్లా కొత్త కొండ మండలం ఒక చిన్నగ్రామంలో జన్మించాడు. తల్లిదండ్రులు కేశవరావు, జారమ్మ. ఆయన పుట్టగానే కొద్ది సమయంలోనే తల్లి మరణించగా, తొమ్మిది సంవత్సరాలపాటు రాయణి పేటలో అమ్మమ్మ కిష్టమ్మ చెంత పోషణలో పెరిగారు. చిన్నప్పుడు ఖాన్గీ (ప్రైవేటు) బడిలో భారత, భాగవతాలు చదివారు. తరువాత నాలుగు సంవత్సరాలు వనపర్తి పాఠశాలలో ఉర్దూ, ఫార్సీభాషను చదువు కున్నారు. తరువాత విలియం వాహబ్ దగ్గర కన్నడ, మరాఠీ భాషలు నేర్చుకున్నారు. నజర్ మహమ్మద్ సహాయంతో 1886లో ముదిగ్లు ఠాణాకు అమీను (సబ్ ఇన్స్పెక్టర్) గా నియమితులైనారు. తరువాత నిజాం సొంత ఎస్టేటు వ్యవహారాలలో ప్రత్యేక అధికారిగా కొంత కాలం వ్యవహరించారు. నిజాయితీ, సమర్థత, విధుల నిర్వహణలో చాకచక్యం కారణంగా అనతికాలంలో పదోన్నతి లభించింది. మహబూబ్‌నగర్, నిజామాబాద్, కరీంనగర్, గుల్బర్గా, అత్రాఫ్ బల్దా (రంగారెడ్డి) జిల్లాలో పోలీసు అధికారిగా విధులు నిర్వహించారు. ఆ తరువాత ఆయన రాజధాని నగరం హైదరాబాద్‌లో నాయెబ్ కొత్వాల్‌గా నియమితులైనారు. అనంతరం కొత్వాల్ (సిటీ పోలీస్ కమిషనర్) అయ్యారు. వేల్సు యువరాజు హైదరాబాదు వచ్చినప్పుడు గట్టి భద్రతా ఏర్పాట్లుచేసి గుర్తింపు పొందారు. 1933 ఏప్రిల్‌లో పదవీ విరమణ చేశారు. వెంకట రామారెడ్డి ఎన్నో సంస్థలను పోషించారు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా



నిలయం వేమనాంధ్ర భాషా నిలయం, బాలసరస్వతి గ్రంథాలయం పురోభివృద్ధికి సహాయం అందించారు. 1946లో జరిగిన 26వ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ మహాసభకు అధ్యక్షత వహించారు. హైదరాబాదులో రెడ్డి విద్యార్థి వసతిగృహం నెలకొల్పారు. తెలంగాణలో విద్యావ్యాప్తిలోనూ, రాజకీయ చైతన్యం నింపడం లోనూ రెడ్డి హాస్టల్ కీలక పాత్ర పోషించింది. హాస్టల్‌ను ప్రారంభించేందుకు గద్వాల మహారాణి, వనపర్తి రాజా, పింగళి కోదండరాం రెడ్డి, గోపాలు పేట, దోమకొండ రాజా, జటప్రోలు రాజా తదతరుల నుంచి దాదాపు లక్ష రూపాయల వరకు చందాలు పోగు చేశారు. తొలుత నగరంలో అద్దె ఇంట్లో రెడ్డి హాస్టల్‌ను ప్రారంభించారు. తర్వాత 1918లో ప్రస్తుతం అబిడ్స్‌లో ఉన్న రెడ్డి హాస్టల్ సొంత భవనంలోకి మారింది. మాతృభాషపట్ల జరుగుతున్న నిరాదరణను చూడలేక, 26 మే 1943 బుధవారం రెడ్డి హాస్టల్ గ్రంథాలయంలో నాటి ప్రముఖ పండితులు, భాషాభిమానులు, కవులు, రచయితలు సమావేశం నిర్వహించిన ఫలితంగా తెలుగు భాషా సంస్కృతుల ప్రచారం ప్రధాన లక్ష్యంగా ఒక సంస్థను స్థాపించాలని చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. సంస్థకు 'నిజాం రాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు' అని పేరు పెట్టారు. పరిషత్తు ద్వితీయ మహాసభ ఓరుగల్లులో 1944 డిసెంబర్ 28, 29, 30 తేదీల్లో వైభవంగా జరగగా, ఉదయ రాజు రాజేశ్వరరావు ఆహ్వాన సంఘానికి అధ్యక్షులు కాగా, కాళోజీ నారాయణరావు కార్యదర్శిగా, మహాసభను రాజాబహద్దూర్ వెంకట రామారెడ్డి ప్రారంభించారు. సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. 1946 మార్చి 15, 16, 17 తేదీల్లో తృతీయ మహాసభలు జరిగాయి. లోకనంది శంకరనారాయణ రావు సభలకు అధ్యక్షత వహించారు. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి సభలను ప్రారంభించారు. నారాయణ గూడ ఆంధ్ర బాలికోన్నత పాఠశాలకు చాలా కాలం అధ్యక్షులుగా పనిచేశారు. ఆంధ్ర విద్యాలయ కార్యవర్గానికి మరణించే వరకు అధ్యక్షులుగా ఉన్నారు. 1926లో "గోలకొండ పత్రిక" స్థాపనకు ముఖ్య కారకులయ్యారు. ఆ కాలంలో ఆయన వలన సహాయం పొందని తెలుగు సంస్థ లేదంటే అతిశయోక్తి కాదు. హరిజనోద్ధరణకు ఏర్పడిన సంఘాలకు, అనాథ బాలల ఆశ్రమాలు, కుష్టు నివారణ సంఘం జంతు హింసా నివారణ సమితి వంటి సంస్థలతో పనిచేసి, వాటికి ఉదారంగా ధన సహాయం చేశారు. ఈ క్రమంలోనే 1933లో రెడ్డి బాలికల హాస్టల్ (నారాయణ గూడ), 1954లో రెడ్డి మహిళా కళాశాల (నారాయణగూడ)లను ప్రారంభించారు. పింగళి సేవలకు గుర్తింపుగా నిజాం రాజు జన్మదినోత్సవం సందర్భంగా 1921లో "రాజా బహద్దూర్" అనే గౌరవం ఇచ్చారు. బ్రిటిష్ ప్రభుత్వం 1931లో ఆయనకు "ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్" గౌరవం ప్రదానం చేశారు.వెంకట రామారెడ్డి కాంస్య విగ్రహం హైదరాబాదులో నారాయణగూడ చౌరస్తాలో ప్రతిష్ఠించారు.వెంకట రామారెడ్డి పేరుతో హైదరాబాద్‌లో ఒక మహిళా కళాశాల స్థాపితమైంది. ఆయన పేరు మీద ట్రస్టును ఏర్పాటుచేసి, ఆ ట్రస్ట్ ద్వారా హైదరాబాద్, సైబరాబాద్ మూడు కమిషనరేట్ల పరిధిలో పనిచేస్తున్న పోలీస్ అధికారులు విధుల్లో ప్రతిభ కనబర్చిన వారికి రాజాబహద్దూర్ వెంకట రామారెడ్డి అవార్డును అందజేస్తున్నారు. పద్నాలుగు సంవత్సరాలు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా పనిచేసి, గ్రామీణ విద్యార్థుల చదువు కోసం రెడ్డి హాస్టల్ స్థాపించి, ఎందరో తెలుగువారు వెలుగులోకి రావడానికి కారకుడైన మహానుభావుడు కొత్వాల్ వెంకటరామారెడ్డి జనవరి 25 తేదీన 1953 సంవత్సరంలో పరమ పదించారు. లోయర్ ట్యాంక్ బండ్‌లోని దోమలగుడ ప్రాంతంలో ఆయన సమాధి ఉంది.


# ప్రజాస్వామ్యానికి ఊపిరి ఓటు హక్కు

స్వతంత్ర భారతంలో తొలి సాధారణ ఎన్నికలు 1951–52లో నిర్వహించడంతో భారత ప్రజాస్వామ్య ప్రయాణం ప్రారంభం అయ్యింది. భారత రాజ్యాంగంలో అధికరణ 326 ప్రకారం 18 ఏండ్లు నిండిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించబడింది. గతంలో 21 ఏండ్ల వయస్సును 61వ రాజ్యాంగ సవరణ ద్వారా 1988లోనచేసిన చట్టం ప్రకారం 18 ఏండ్లకు కుదించబడింది. నియోజక వర్గ పౌరుడిగా రిజిస్టర్డ్ ఓటరు నమోదును పూర్తి చేసుకొని మానసిక ఆరోగ్యంతో ఉన్న 18 ఏండ్లు దాటిన పౌరులందరికీ ఓటు హక్కు అనివార్యంగా కల్పించబడుతుంది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం వర్ధిల్లుతున్న భారత దేశంలో ఎన్నికలు సజావుగా జరగడం, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే సదవకాశాన్ని కల్పించడంతో మన దేశం ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తూ, మార్గనిర్దేశనం చేస్తుండడం హర్షదాయకం. ప్రజాస్వామ్యానికి పునాది ఓటింగ్ ప్రక్రియ. పౌరులు తమ ఓటు హక్కును నిర్భయంగా, నిష్పక్షపాతంగా వినియోగించుకోవడం ద్వారా తమ మెచ్చిన నాయకులను ఎన్నుకోవడం, దేశ సమ్మిళిత అభివృద్ధిలో ప్రతి ఒక్కరు తమ పాత్రను నిర్వహించడం జరగాలి. ఓటు హక్కు సద్వినియోగం, యువ ఓటర్ల నమోదు, నిష్పాక్షికంగా విధిగా ఓటు వేయడం, ప్రభుత్వ ఏర్పాటులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావడం లాంటి లక్ష్యాలను అవగాహన పరచడానికి ప్రతి ఏట 25 జనవరి రోజున దేశవ్యాప్తంగా "జాతీయ ఓటర్ల దినోత్సవం" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. జాతీయ ఓటర్ల దినోత్సవం–2025 ఇతివృత్తంగా "ఓటింగ్ కన్న ముఖ్యమైనది లేదు, నేను తప్పక ఓటు వేస్తాను" అనే అంశాన్ని తీసుకొని విస్తృత ప్రచారం చేయడం జరుగుతున్నది. 25 జనవరి 1950న భారత ప్రభుత్వం "భారత ఎన్నికల కమీషన్(ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా, ఈసిఐ)"ని ఏర్పాటు చేసిన అంశానికి గుర్తుగా ప్రతి ఏట 25 జనవరిన జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించడం కొనసాగుతున్నది. భారత దేశంలో నేడు "ఎన్నికలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్(ఈవిఎం)" లేదా బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. పట్టణ ఓటర్ల నిరాసక్తతను తట్టి లేపడం, ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించడం, ఎన్నికల్లో ప్రలోభాలకు అడ్డుకట్ట వేయడం, ధన ప్రవాహాన్ని అదుపు చేయడం, ఎన్నికల నేరాలను తీవ్రంగా తీసుకోవడం లాంటివి ఈసిఐ కనీస బాధ్యతగా తీసుకోబడుతున్నాయి. ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోవడం, ఓటింగ్ శాతాన్ని పెంచడం లాంటి కార్యక్రమాల కోసం ఎపిక్ కార్డుల జారీ, ఓటరు ఐడీల వితరణ, ఈ–ఎపిక్, స్వీప్, ఓటరు అవగాహన, ఓటరు అవగాహన క్లబ్బుల ఏర్పాటు లాంటి చొరవను ఈసిఐ నిర్వహిస్తున్నది. ఓటు హక్కు ఒక పౌరసత్వం లాంటిది. ఓటు వేయని వారు దేశ పౌరుగానే భావించరాదు. ఓటు వేయని పౌరులకు ప్రశ్నించే హక్కు ఉండదని ప్రచారం చేయాలి. ఓటు హక్కు వినియోగించుకోవడం తప్పనిసరి ప్రతి ఒక్కరు భావించిన నాడు మాత్రమే ప్రజాప్రభుత్వాలు ఏర్పడి, ప్రజలకు ప్రయోజనకర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగడం, ప్రభుత్వ నిధుల సద్వినియోగం, అక్రమాలకు అడ్డకట్ట లాంటివి సుసాధ్యం అవుతాయని గమనించాలి. 18 ఏండ్లు నిండిన వెంటనే యువత మన ఓటరు నమోదు పూర్తి చేసుకొని, బాధ్యతగల ఓటరుగా ప్రవర్తించాలి. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు గొడుగు పట్టిన మహానుభావులను స్మరించుకోవడం, మన ఓటు మన స్వరం అని నినదించడం నిరంతరం జరగాలి. బాధ్యతగల ఓటరుగా గర్వపడుతూ, ఓటు హక్కు వినియోగంతో మనదైన ప్రభుత్వాన్ని ఏర్పరచుకొని దేశ సమగ్రాభివృద్ధికి గట్టి పునాదులు వేయాలని ఆశిద్దాం. భవ్య భారత సౌధానికి ఇటుకలు ఓటర్లని భావించి ఓటును సద్వినియోగం చేసుకుందాం.




# చిరస్మరణీయాలు కాకర్ల సేవలు

కాకర్ల సుబ్బారావు పేరొందిన రేడియాలజిస్ట్. నిమ్స్ ఆసుపత్రిని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. వైద్యశాస్త్రంలో ఆయన చేసిన సేవలకు గాను 2000 సంవత్సరంలో భారత ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ పురస్కారాన్ని ఇచ్చింది. సుబ్బారావు 1925 జనవరి 25 న, కృష్ణా జిల్లా పెదముత్తేవి గ్రామంలో ఒక మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. తమ గ్రామంలో పాఠశాల లేనీ కారణాన సుబ్బారావు ఏడవ వరకు ఇంటి వద్దే చదువుకున్నారు. అనంతరం గ్రామానికి ఐదు కిలోమీటర్ల దూరంలోనున్న చల్లపల్లిలో పాఠశా ల చదువు పూర్తి చేశారు. 1937 – 1944 మధ్యలో బందరులోని హిందు కళాశాలలో పట్టభద్రు డయ్యారు. ఆయన మొదట ఇంజనీరు కావాలనుకున్నా, విశాఖపట్నంలో ఎంబిబిఎస్ కి సీటు రాగా, తమ వారికి ఎవరికీ తెలియ కుండా విశాఖపట్నం వెళ్ళి ఆంధ్ర వైద్య కళాశాలలో వైద్య విద్యలో చేరారు. 1950 లో ఉత్తీర్ణు డయ్యారు. తర్వాత భారత సైన్యంలో పనిచేయాలనుకున్నా, కొన్ని అనారోగ్య సమస్యల వలన అధికారులు అంగీకరించలేదు. 1951 సంవత్సరంలో హౌస్ సర్జన్సీ చేసిన తరువాత వైద్యంలో ఉన్నత విద్య కోసం ప్రత్యేక పారితోషికంతో అమెరికా వెళ్ళి, న్యూయార్క్ విశ్వ విద్యాలయంలో ఎం.ఎస్ పూర్తి చేశారు. అమెరికన్ కాలేజ్ ఆఫ్ రేడియాలజీలో ఫెలోషిప్ కూడా పూర్తి చేసి, స్వ దేశానికి తిరిగి వచ్చారు. అమెరికాలో వైద్య పరీక్షలైన అమెరికా రేడియాలజి బోర్డు పరీక్షలలో 1955 సంవత్సరంలో ఉత్తీర్ణులై న్యూయార్క్, బాల్టిమోర్ నగరాలలోని ఆసుపత్రులలో 1954–1956 సంవత్సరం వరకు పనిచేశారు. సుబ్బారావు 1956 సంవత్సరంలో ఇండియా తిరిగి వచ్చి



హైదరాబాదు నగరంలో ఉన్న ఉస్మానియా వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేరి, అక్కడే ప్రధాన రేడియాలజిస్టుగా పదోన్నతి పొందారు. 1970లో సుబ్బారావు మళ్ళీ అమెరికా వెళ్ళి, యునైటెడ్ కింగ్‌డమ్ వారి ఫెల్లో ఆఫ్ రాయల్ కాలేజి ఆఫ్ రేడియాలజిస్టు అనే పట్టా సంపాదించు కొన్నారు. అమెరికా లోని అనేక ఆసుపత్రు లలో పనిచేశారు. 1986 సంవత్స రంలో నందమూరి తారక రామా రావు ప్రవాస ఆంధ్రులకు చేసిన విజ్ఞప్తి మేరపు సుబ్బారావు దేశానికి తిరిగి వచ్చి హైదరాబాదులోని నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడి కల్ సైన్సెస్ (నిమ్స్) లో చేరారు. నిమ్స్ ఆసుపత్రి సుబ్బారావు చేరక మునుపు వరకు ఎముకల ఆసు పత్రిగా ప్రసిద్ధి చెందింది. సుబ్బా రావు అక్కడ చేరాక అన్ని విభాగా లనూ అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు కార్పోరేటు ఆసు పత్రులకు దీటైన స్థాయికి తీసుకొని వచ్చారు. నిమ్స్ సంస్థ రాష్ట్ర, దేశ వ్యాప్తంగా రోగుల చికిత్సా పరంగా, వైద్య వృత్తి శిక్షణా పరంగా, వైద్య పరిశోధన పరంగా, పేరెన్నిక కలిగిన వైద్య సంస్థగా కృషి చేశారు. సుబ్బారావు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా మెట్టమెదటి అధ్యక్షులు, వ్యవస్థాపకులు. సుబ్బారావు రేడియాలజిలో అనేక పుస్తకాలు, జర్నల్స్ లో పరిశోధనా వ్యాసాలు వ్రాశారు. దేశ విదేశాలలో వైద్య ఉపన్యాసాలు ఇచ్చారు. యాభై ఏళ్ల అనుభవంలో అనేక బహుమతులు, సన్మానాలు పొందారు. సుబ్బారావు వైద్యశాఖకు, మాన వాళికి చేసిన సేవకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 2000 సంవత్సరంలో పద్మశ్రీ అవార్డు ప్రదానం చేసి సత్కరించింది. ఇండియా రేడియాలాజికల్ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ వారి అనుబంధ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చార్టరు సుబ్బారావుకు 2001 మార్చి 17న జీవితకాలపు కృషి అవార్డు ప్రదానం చేశారు. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2021 ఏప్రిల్ 16 న మరణించారు.

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :** గండీడ్,: అర్హత గల ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయిఅన్నారు.శు క్రవారంమహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో

ప్రజాపాలన గ్రామసభలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పాల్గొన్నారుఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలం లో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.జనవరి 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్తరేషన్ కార్డు లు జారీకి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. అనంతరంజిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూరైతు భరోసా సాగు యోగ్యం కాని భూములకు వర్తించదని,సాగు యోగ్యమైన భూములకు సంవత్సరం కు 12 వేల చొప్పున అంద చేయడం జరుగుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని అర్హులు అందరికీ అండగా చేయడం కూడా జరుగుతుందని అన్నారు.ఇప్పటి వరకు దరఖాస్తు చేయని వారు,జాబితా లో పేర్లు లేకుంటే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అనంతరం మహ మ్మదాబాద్ గ్రామ సభలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు ప్రభుత్వ



సంక్షేమ పథకాలలో అత్యంత పేదలు వితంతు మహిళలకు పథకాలలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని అలాగే ఉగాది నుండి పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ పిడి నర్సింహులు, ఎంపీడీవో దేవన్న, ఎమ్మార్వో తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే ఎమ్ నారాయణ, మాజీ ఎంపీపీ శాంతి, నాయకులు మోహన్ నాయక్, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలి

**ఆర్టిజన్ జేఏసీ పెద్దపల్లి జిల్లా నాయకులు**

**అగ్నిధార న్యూస్,( పెద్దపల్లి):** తెలంగాణ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని గత నాలుగు రోజులుగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని విద్యుత్తు ఎస్సీ ఆఫీసు వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారంతో ముగిశాయి.ఈ సందర్భంగా.. టీవీ ఏసి జెఏసి పెద్దపల్లి చైర్మన్ మల్లారి కిషన్ రెడ్డి, కన్వీనర్ మట్ట రాజు, కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్ లు మాట్లాడారు., విద్యుత్తు ఉత్పత్తి, సరఫర, పంపిణీ తదితర కీలకమైన విభాగాల్లో విద్యుత్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న వారిని ఆర్టిజన్స్ అనే పేరు పెట్టి 2017 నుండి దగా చేస్తున్నారని ఆవేదన చెందారు, ఒకే విద్యుత్ సంస్థలో ఒకే విధమైన పనిచేస్తున్న వారికి రెండు సర్వీస్ రూల్స్ పెట్టి విద్యుత్ ఉద్యోగులకు ఒక తీరుగా ఆర్టిజన్స్ కు మరొక తీరుగా వేతనాలు, సౌకర్యాలు, హక్కులు, ప్రమోషన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తున్నారని, ఆరోపించారు .ఆర్టిజన్స్ అందరినీ విద్యుత్



ఉద్యోగుల రూల్స్ లో చేర్చి కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఆర్టిజన్స్ అందరినీ కన్వర్షన్ చేసి వారి విద్య అర్హతకు అనుగుణంగా ఉద్యోగాలు కల్పిస్తామని వాగ్దానం చేసిందని గుర్తు చేశారు, ఈ విషయమై టీవీఏ సి ఆర్టిజన్ జేఏసీ నాయకత్వం ఉప ముఖ్యమంత్రిని, విద్యుత్ శాఖ మంత్రి అయినటువంటి బట్టి విక్రమార్క ని కలిసి విన్నవించామని తెలిపారు, గత ఐదు మాసాలుగా వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సంవత్సరం గడిచిన ఆర్టిజన్స్ సమస్యలను పరిష్కరించకుండా దాటేసే ధోరణి కాలయాపన ప్రదర్శించడం సరైనది కాదని అన్నారు, ఇప్పటికైనా ఆర్టిజన్స్ జేఏసీ నాయకత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ..., కో చైర్మన్ గుజ్జుల శ్రీనివాస్, కో చైర్మన్ ఎల్లయ్య, ఫైనాన్స్ సెక్రటరీ దండ దేవేందర్, కో కన్వీనర్ సందీప్, తిరుపతి, జయదేవ్, శ్రావణ్, కృష్ణమూర్తి,సురేష్, రవి, అవుల మహేష్, ఒడ్డేపల్లి సురేష్, రాజేందర్, రమేష్, రఘు, కుమార్, సందీప్ , హనుమండ్లు, ప్రణయ్, తదితరులు ఉన్నారు.....


# అన్ని శాఖల సమన్వయంతో ప్రజాభిప్రాయ సేకరణ జరగాలి.



## ఎన్టీపీసీలో కొత్త ప్లాంట్ నిర్మాణం కోసం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం... భద్రత ఏర్పాట్ల పై సమీక్ష

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి అధ్యక్షతన ఈ నెల 28 వ తేదీన జిల్లా పరిషత్ పాఠశాల, జ్యోతి నగర్ ఎన్టీపీసీ లో జరిగే ఎన్టీపీసీలో 2400 మెగా వాట్ల కొత్త ప్లాంట్ నిర్మాణం కోసం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం కు సంబందించి పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ వేణు , పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., , ఎన్టీపీసీ, రెవిన్యూ అధికారులు, ఇతర శాఖ ల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశం లో పటిష్టమైన భద్రత బందోబస్త్ ఏర్పాట్లు, కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, చర్యలు, ఎన్ని గ్రామాలు, ఎంతమంది ప్రజలు హాజరు అవుతారు, సమావేశం లో పాల్గొనే ముఖ్యమైన వారి లిస్ట్ గురించి, పాస్ ల ఇష్యూ, బారికేటింగ్ ఏర్పాటు, మీటింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ ఎంట్రీ, ఎగ్జిట్ దారుల గురించి, ఆఫిషల్స్ వచ్చే దారిలో బందోబస్త్ మరియు పబ్లిక్ వచ్చే దారిలో క్యూఆర్టి ల ఏర్పాటు, పబ్లిక్ మీటింగ్ పబ్లిక్ గ్యాలరీ లో పోలీస్ సిబ్బంది ఏర్పాటు, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ డైవర్షన్స్, పార్కింగ్ స్థలాలు గురించి, పబ్లిక్ భోజనాలకి సంబందించిన ఏర్పాటు స్థలం, ఎప్పటి నుండి ఇప్పటివరకు మీటింగ్ కార్యక్రమం, సమావేశం లో ఏర్పడే ప్రధాన సమస్యలు, వాటిపై ముందస్తు చర్యల పై చర్చించడం జరిగింది. ఈ సమావేశం లో పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) వేణు, పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, చందన్ కుమార్ సమంత, ఎన్టీపీసీ, సిజీఎమ్, బి. కె. శికధర్ హెచ్ ఓ హెచ్ ఆర్, బినోయ్ జోషి ఏజిఎం, ప్రవీణ్, డీజీఎం (హెచ్ ఆర్), కె. వి. రావు, డిజిఎం (ఈ ఎం జి ), బి గంగయ్య ఆర్డీవో పెద్దపల్లి, డి. వి. కె శాస్త్రి డి సి/ సిఐఎస్ఎఫ్,ఎం. వాసంతి తహసిల్దార్ కమాన్పూర్, జ్యోతి తహిసిల్దార్ పాలకుర్తి, తూము రవీందర్, తాసిల్దార్, అంతర్గం, టి రాజలింగు అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, కుమారస్వామి తహసిల్దార్ రామగుండం, బిక్షపతి, ఈ ఈ, టీజీపీసీబీ ఆరో, రామగుండం, వీరేష్, ఏ ఈ ఈ ,టీజీపీసీబీ, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి,గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కుమార్, అంతర్గం ఎస్ఐ వెంకటేష్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, ఎన్టీపీసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తితో ఆత్మహత్య....



**అగ్నిధార న్యూస్, భీమారం మండలం,జనవరి 24:** జగిత్యాల జిల్లాభీమారం మండల కేంద్రానికి చెందిన చెందిన చెరుకూరి లక్ష్మి ( 52) గత ఐదు సంవత్సరాల నుండి క్యాన్సర్తో బాధపడుతూ పలు ఆసుపత్రులలో చూపించిన గాని నయంకానందున, క్యాన్సర్ చికిత్స కు అధిక మొత్తంలో ఖర్చులు అవుతుందని, కొడుకు కోడలు గొడవపడి గత మూడు సంవత్సరాల నుండి వేరువేరుగా ఉంటున్నారన్న విషయంతో మానసికంగా బాధపడుతూ జీవితం మీద విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో నైలాన్ తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి కుమారుడు ప్రస్తుతం గల్ఫ్ దేశంలో ఉంటున్నాడు. భర్త కూలీ పని చేస్తూ జీవిస్తున్నాడు. మృతురాలి కూతురు స్వప్న ఫిర్యాదు మేరకు మేడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కొనసాగిన విద్యుత్ ఆర్టిజన్ల దీక్ష



**వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాల్సిందే.**

**దీక్షకు మద్దతు తెలిపిన పలు విద్యుత్ ఉద్యోగ సంఘాలు.**

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** విద్యుత్ సంస్థలలో పని చేస్తున్న ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలంటూ పెద్దపల్లి డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ఆవరణలో చేపట్టిన ఆర్టిజన్ల రిలే నిరాహార దీక్ష ఐదవ రోజు కొనసాగింది.ఈ దీక్షకు తెలంగాణ ఎస్సీ,ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్,1104 ,1535,సిఐటియు,బిసి ఎంప్లాయిస్ యూనియన్ ల నాయకులు హాజరై దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఒకే సంస్థలో రెండు సర్వీసు రూల్స్ అమలు చేయడం అన్యాయమని, బ్రిటిష్ ప్రభుత్వం నాటి రూల్స్ రద్దు ఏపిఎస్ఈబి రూల్స్ వర్తింపజేసి ఆర్టిజన్లకు న్యాయం చేయాలని యాజమాన్యాన్ని,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పూర్తి మద్దతు ఉంటుందని నాయకులు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం స్టాండింగ్ ఆర్డర్స్ రద్దుచేసివిద్యార్హతలను బట్టి ఆర్టిజన్లకు పదోన్నతులు కల్పించాలని ,న్యా యపరమైన సమస్యలుపరిష్కరించాలని ,పర్మనెంట్ ఉద్యోగులతో సమానంగా గుర్తించాలని నాయ కులుపేర్కొన్నారు.ఇప్పటికైనా ఆర్టిజన్ జెఏసి నాయకులతో చర్చలు జరిపి సమస్యలు పరి ష్కరి ంచాలని లేని పక్షంలో హక్కులు సాదించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు నేతలు ఎరవెల్లి.ముత్యంరావు,బిక్షపతి ప్రభుత్వాన్ని ,విద్యుత్ సంస్థల యాజమాన్యన్ని డిమాండ్ చేసారు.

# యత్రి డిగ్రీ అధ్యాపకులను కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి నాగయ్య

**ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి**

**పోకల నాగయ్య**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి జిల్లా:** శుక్రవారం రోజున జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలోని అధ్యాపకులను కలిసిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి టీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పోకల నాగయ్య అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ గత 18 సంవత్సరాల నుండి అధ్యాపక ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న వ్యక్తిగా మీలో ఒకడిగా ఎమ్మెల్సీ బరిలో నిలుస్తున్నాని మీ అందరి మద్దతు ఉండాలని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు రాజకీయ అతీతంగా మన సమస్యల పరిష్కారం కోసం పెద్దల సభలో మాట్లాడే అవకాశాన్ని మీరందరూ కల్పించాలని మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ అధ్యాపక సమస్యలపై దృష్టి సారించి ఫీజు రీఎంబర్స్మెంట్ రాక యజమాన్యాలు అధ్యాపకుల జీతాలు చెల్లించలేని స్థితిలో ఉన్నారని ఇటు యజమాన్యాలు ఇటు అధ్యాపకులు విద్యార్థులు చాలా సమస్యల్లో కొట్టుమిట్టు ఆడుతున్నారని వెంటనే దీనిపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని టి ఎల్ ఎఫ్ పక్షాన కోరుతున్నారు కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్ రవీందర్ ప్రిన్సిపాల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# హామీల అమలు ఏమైందన్నా మహిళపై ఎమ్మెల్యే చిందులు



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** మహమ్మదాబాద్ లో నిర్వహించిన గ్రామసభలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి హాజరై అర్హత గల అందరికీ ప్రభుత్వ పథకాలు ఇస్తామంటూ మాట్లాడుతున్న సమయంలో గ్రామ సభలో ఉన్న ఓ మహిళఏడ వస్తున్నాయంటూ ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లి ప్రశ్నించబోయింది అక్కడ ఉన్న నాయకులు పోలీసులు మహిళను అడ్డుకొని కూర్చుండబెట్టారు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కలగజేసుకొనికుసో కూసో అంటూ గయ్యాలీల మాట్లాడితే తథాస్తు దేవతలు ఉంటారు . గోవిందా గోవిందా గోవిందా అన్నట్లే అయితావుఅంటూ మహిళపై ఎమ్మెల్యే వింగంగా మాట్లాడడం గమనార్గం అలాగే ఎమ్మెల్యే ప్రసంగిస్తున్న సమయంలో చుట్టుముట్టు ఉన్న కాంగ్రెస్ నాయకులు జై కాంగ్రెస్... జై కాంగ్రెస్... ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని అనడంతో ఇది గ్రామసభన లేక పార్టీ సభన అన్న విధంగా గ్రామ సభకు వచ్చిన గ్రామస్తులు వారి తీరుపై మండిపడ్డారు

# చిన్నాల కొమురయ్య దశదిన కర్మలకు హాజరైన సమతా సైనికులు



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం కార్పొరేషన్ 5 వ డివిజన్ నర్రశాలపల్లి కి చెందిన సమతా సైనిక్ దళ్ సభ్యులు మాధరవేణి మధు బాబాయ్ గారైన చిన్నాల కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం నిర్వహించిన వారి దశదినకర్మకు సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ ఆదేశాల మేరకు సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు చిన్నాల కొమురయ్య చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు సమతా సైనిక్ దళ్ ,సమతా ఫౌండేషన్ ద్వారా అండగా ఉంటామని భరోసా నింపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ పట్టణ కమిటీ సభ్యులు మాధరవేణి మధు. జుమ్మిడి అశోక్.చీమల ఆనంద్.చంధనగిరి శివప్రసాద్. ఆంత్రం హరీష్. మృతుని కుమారులు శ్రీనాథ్ .శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం ఐడిని ఆయుష్మాన్ భారత్ ఐడికి లింక్ చేయాలి



**కాంగ్రెస్ పార్టీ మూడవ డివిజన్ అధ్యక్షుడు ఈదునూరి మల్లేష్**

**అగ్నిధార న్యూస్,( రామగుండం)** 30 సంవత్సరాల పైబడిన వారందరూ కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం ఐడిని ఆయుష్మాన్ భారత్ ఐడికి లింక్ చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మూడవ డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీలోని అంబేద్కర్ భవనంలో సమావేశం ఏర్పాటు చేసి పథకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు గోలి వాడ చంద్రకళ ,ఏఎన్ఎం సుగున , భాగ్యలక్ష్మి, నాసా సునీత, ఏన్ రెడ్డి, భాగ్య తదితరులు పాల్గొన్నారు

# గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు ఘనంగా చేయాలి

**అధికారులకు జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి ఆదేశం**

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జనవరి 26న ప్రభుత్వ పాలిటెక్నిక్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న గణతంత్ర వేడుకలను శుక్రవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, డి.ఎస్పీ వేంకటేశ్వర రావు తో కలిసి స్థల పరిశీలన చేశారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చే అతిథులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలకు కూర్చోడానికి సరైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.తాత్కాలిక వైద్య శిబిరం, తాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. వేదిక ఏర్పాటు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, స్వాతంత్ర్య సమర యోధులకు సన్మానం, పోలీస్ కవాతు, శకటాల ప్రదర్శన, జిల్లా అభివృద్ధి కార్యక్రమాల పై స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వంటి కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, డి.ఎస్.పి వెంకటేశ్వరరావు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఏవో భాను ప్రకాష్, స్థానిక తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఎన్నికల బరిలో బచ్చురాం



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం కాలపరిమితి ముగిసిన అందులకు కొత్తగా నిర్వహించబోయే ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసినారు ఫిబ్రవరి 4 తారీఖు నిర్వహించబోయే ఎన్నికలకు నేడు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది ఈ సందర్భంగా బచ్చురాం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం బచ్చురాము మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తాననిఅయన అన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా నామినేషన్ దాఖలు చేశారు.ఎన్నికల నిర్వహకులు పొట్టు యాదగిరి, మారం బాలీశ్వరయ్య ఇటుకూరి వీరయ్య లకు నామినేషన్ పత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు.

# గురుకుల 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల రాయికోడ్ మండల పరిధిలోని అల్లపూర్ గ్రామ శివారులో బాలికల గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశాలకు ఆహ్వానం సేకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ దత్తరాన్ని ఓ ప్రకటనలో తెలిపారు అర్హులైన అభ్యర్థులు ఫిబ్రవరి 1 లోపు ఆన్లైన్లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని చేసుకోవాలన్నారు ఐదవ తరగతిలో తరగతితో పాటు ఆరు ,ఏడు ,ఎనిమిది ,తొమ్మిదో తరగతిలో మిగిలి ఉన్న సీట్లను కూడా దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి కులము ఆదాయము ఆధార్ కార్డు నెంబర్ ఫోటో బర్త్ సర్టిఫికెట్ తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్షలు ఫిబ్రవరి 23న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు ఉంటుందని తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి



## సిపిఐ జిల్లా కార్యదర్శి బాల్ నరసింహ

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** చారగొండ మండల కేంద్రలో శుక్రవారం ఉదయం బస్టాండ్ కూడలి లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిపిఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాల నరసింహ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో హామీలు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను కేంద్ర ప్రభుత్వం మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు. సిపిఐ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ, శంకర్, వంగూరు సిపిఐ మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు, ప్రజా నాట్యమండలి జిల్లా సీనియర్ నాయకులు, తన్నీరు మల్లయ్య, సిపిఐ చారకొండ మండల నాయకులు జెల్ల కృష్ణయ్య. మద్ది నారంరెడ్డి. జెల్ల బాలయ్య. మొగిళ్ల శ్రీను ఏసారపు అశోక్ గౌడ్. బి. శంకరయ్య. జూలూరి కృష్ణయ్య. తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా ముఖ్య మంత్రి సహాయ నిధి

## ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి





కల్వకుర్తి నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన వివిధ మండలాలకు చెం దిన లబ్ధిదారులకు హైద రాబాదులోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివా సంలో 3.50 లక్షల విలు వైన ముఖ్య మంత్రి సహా య నిధి చెక్కులు మరియు 1.50 లక్షల విలువైన చె క్కును బాధితులకు మం డలాల ముఖ్య నాయకుల ద్వారా అందజేయడం జరి గింది . అనంతరం జీవన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కళమ్మ, బాల కృష్ణయ్య, సువర్ణలను హాస్పిటల్లో పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులని కోరారు. ఈ కార్యక్రమంలో మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బాధితులు పాల్గొన్నారు.

# విద్యార్థులచే రోడ్డు భద్రత, నియమాలపై ప్రజలకు అవగాహన ర్యాలీ..

### విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలి.

### వాహనం నడిపే సమయం లో స్వీయ రక్షణ కు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి

### : జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు





**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంచిర్యాల జోన్ భీమారం ఎస్సై శ్వేత ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా స్థానిక జడ్పీ ఎస్ఎస్ పాఠశాల విద్యార్థులచే రోడ్డు భద్రత ట్రాఫిక్ రూల్స్ పై ప్రజలకు అవగాహన కల్పించడానికి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇట్టి ర్యాలీకి జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీ ప్రారంభించడం జరిగింది.ఇట్టి ర్యాలీ జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి బస్టాండ్ ఏరియా నుండి అవడం ఎక్స్ రోడ్ వరకు నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థినీ విద్యార్థులు తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించేలాగా, మరియు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ డ్రైవింగ్ చేసేలా చూడా లన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహన దారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయం లో ఇన్సూరెన్స్ వర్తించదు కాబట్టి ఇన్సూరెన్స్ గడువు ముగియక ముందే దానిని రినివల్ చేసుకోవాలని సూచించారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఏసీపీ వెంకటేశ్వర్ తెలిపారు. పోలీస్ జరిమానాలు అనేవి వాహనదారులకు ఒక హెచ్చరిక లాంటిదని కాబట్టి వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఈ సందర్భంగా ఏసీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఏసిపి వేంకటేశ్వర్లు , ఎస్సై శ్వేత, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మాచర్ల, ఆనంద్ పాల్, కానిస్టేబుల్ కిరణ్, నసీర్, రవళి, స్రవంతి, హోం గార్డ్ లాస్మయ్య, మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పారదర్శక పాలన కోసమే ప్రజా పాలన గ్రామసభలు

### పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

### వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**అగ్ని ధార న్యూస్ గోపాలపేట వనపర్తి జిల్లా:**తెలంగాణ రాష్ట్రంలో పారదర్శకవంతమైన ప్రజాపాలనను అందించడమే లక్ష్యంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన గ్రామసభలను గ్రామ గ్రామాన నిర్వహిస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.గోపాలపేట మండలం ఏదుట్ల గ్రామంలో శుక్రవారం నాడు నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.

నేడు నిర్వహించే గ్రామ సభల్లో రేషన్ కార్డుల కోసం, ఇందిరమ్మ ఇండ్ల కోసం వేలాదిగా దరఖాస్తులు వస్తున్నాయని, దరఖాస్తు చేసుకునే ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ఎవ్వరు కూడా నిరాశ నిస్పృహలకు లోను కావద్దని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు వచ్చే అధికారులకు గ్రామస్తులు సహకరించి ప్రభుత్వ పథకాలను లబ్ధి పొందాలని ఆయన సూచించారు.ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని ప్రజలెవరు ఆత్రుత చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో గోపా ల పేట, రేవల్లి, ఏదుల, మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కా ర్యకర్తలు అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో బాలికలు అన్ని రంగాలలో విజయాలు సాధించాలి

## నేటి బాలికలు దేశానికి గొప్ప వీర వనితలు

## తెలంగాణ టాస్క్ సి ఓ ఓ,ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** జాతీయ బాలికల దినోత్సం సందర్భంగా నియోజకవర్గంలోని బాలికలకు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ టాస్క్ సి ఓ ఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ప్రభుత్వం 2008 నుంచి జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించడం ప్రారంభించింది. అని అయితే 1966వ సంవత్సరంలో జనవరి 24న ఇందిరా గాంధీ భారత ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దేశంలో అత్యున్నత పదవికి ఒక మహిళా తొలిసారి ప్రధాని హోదాలో ప్రమాణం చేసిన రోజు కాబట్టి దీనిని జాతీయ బాలికా దినోత్సవంగా జరపాలని నిర్ణయించడం జరిగింది అన్నారు. దేశంలో బాలికలు అన్ని రంగాలలో పోటీపడి విజయాలు సాధించాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖను కూడా జాతీయ బాలికా దినోత్సవం ప్రారంభించిన రోజే (జనవరి 24, 2008)లో ప్రారంభించారు. బాలికలపై సమాజంలో ఉన్న వివక్షను దూరం చేయడానికి, వారికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించడమే దీని ప్రధాన లక్ష్యం అని ఆయన అన్నారు.

# గ్రామాలలో నిజమైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాలి

## కలెక్టర్ బాదావత్ సంతోష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి మండలం రేపూరు గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలనలో భాగంగా ముఖ్య అతిథిగా హాజరైన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ఈ సందర్భంగా ఈ సందర్భంగా గ్రామ సభలో ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, నిజమైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని అధికారులకు ఆయన సూచించారు ఎ లాంటి అవినీతికి పాల్పడిన అధికారుల పై చర్యలు తీసుకుంటామని తెలిపారు అదే విధంగా ప్రభుత్వం ఈనెల 26 తేదీ నుండి మరో 4 పథకాలు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో, తహసిల్దార్ ఇబ్రహీం, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా సైదులు దేవుని(దర్గా) గంధోత్సవం





ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్- సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**(అగ్ని ధార న్యూస్ కల్వకుర్తి) :** వెల్దండ మండలం భైరాపూర్ గ్రామంలో జరుగుతున్న సైదులు దేవుడు(దర్గా) గందోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దర్గా వద్ద గ్రామ ప్రజలు ఘనంగ స్వాగతం పలికారు.గ్రామ ప్రజల తో పాటు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే సైదులు దేవుని(దర్గా) గందోత్సవంలొ పాల్గొనడం ఆనందంగా ఉందని.మున్ముందు ఇలాంటి ఉత్సవాలు ఇంకా గణంగా జరుపుకోవాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.ఈ సంధర్బంగా గందోత్సవంలో పాల్గొన్న భక్తులు,గ్రామస్తులు మాట్లాడుతూ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సైదులు దేవుని దర్గా వద్దకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఐక్యత ఫౌండేషన్ ద్వారా 2.50.లక్షల రూపాయలతో రేకుల షెడ్ నిర్మాణం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ,ఎల్లపుడు ఆ దేవుని ఆశీర్వాదాలు ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో,ఐక్యత ఫౌండేషన్ సభ్యులతో పాటుగ్రామస్తులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

## ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్.






**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, జనవరి-24:** పంచాయతీరాజ్ శాఖ పరిధిలో నూతనంగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడారు గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, పాఠశాలల మరమ్మతు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఈ పనులకు సంబంధించి అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, వేగవంతంగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారుఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి



## సిపిఐ జిల్లా కార్యదర్శి బాల్ నరసింహ

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** చారగొండ మండల కేంద్రలో శుక్రవారం ఉదయం బస్టాండ్ కూడలి లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిపిఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాల నరసింహ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో హామీలు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను కేంద్ర ప్రభుత్వం మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు. సిపిఐ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ, శంకర్, వంగూరు సిపిఐ మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు, ప్రజా నాట్యమండలి జిల్లా సీనియర్ నాయకులు, తన్నీరు మల్లయ్య, సిపిఐ చారకొండ మండల నాయకులు జెల్ల కృష్ణయ్య. మద్ది నారంరెడ్డి. జెల్ల బాలయ్య. మొగిళ్ల శ్రీను ఏసారపు అశోక్ గౌడ్. బి. శంకరయ్య. జూలూరి కృష్ణయ్య. తదితరులు పాల్గొన్నారు.

# అజాతశత్రువు బిరుదు రాజమల్లు

**బిరుదు రాజమల్లన్న కు ఘన నివాళులు..**

**ప్రజల మనిషి స్వర్గీయ బిరుదు రాజమల్లు ..**


**ఆయన లేని లోటు తీర్చలేనిది..**

**సుల్తానాబాద్ లో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు కాంస్య విగ్రహా ఆవిష్కరణ...**

**ప్రజాదరణ గల నాయకుడు బిరుదు రాజమల్లు తీర్చలేనిది ..**

**పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ.చింతకుంట విజయరమణ రావు..**





బడుగు, బలహీన వర్గాల ప్రతినిధిగా గుర్తింపు పొందిన రాజమల్లు ని చిరాస్మరణీయులుగా ప్రజల్లో నిలిపేందుకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు తన సొంత ఖర్చులతో సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రధాన కూడలి వద్ద స్వర్గీయ బిరుదు కాంస్య విగ్రహాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు.పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు చౌరస్తాలో విగ్రహాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో నాయకులతో, ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్ రావు తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు సుల్తానాబాద్ పట్టణంలోని మార్కండేయ కాలనీ సమీపంలో రాజమల్లు స్మృతి వనం వద్ద ఆయన కుటుంబ సభ్యులతో నియోజకవర్గ నేతలు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నివాళులర్పించి స్మరించుకున్నారు. నంతరం స్థానిక సాయిరాం గార్డెన్ లో ఏర్పాటు చేసిన సంతాప వర్ధంతి సభలో నాయకులతో ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు చందుపట్ల రాంరెడ్డి, కోరుకంటి చందర్ తో, కాంగ్రెస్ నాయకులతో బిరుదు కుటుంబ సభ్యులతో కలిసి బిరుదు రాజమల్లు చిత్రపటానికి పూలమాల వేసి పాత జ్ఞాపకాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నాలుగు సార్లు ఎమ్మెల్యే గా పనిచేస్తే ఎంత ఆదరణ ఉంటుందో ఒక్కసారి మాత్రమే ఎమ్మెల్యేగా ఉన్న రాజమల్లు అంత ప్రజాదరణ ఉండటం ఆయన వ్యక్తిత్వానికి అద్దం పడుతుందన్నారు. రాజమల్లు రాజకీయంగా ఎన్నో ఒడిదొడుగులకు గురైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో నిలబడి కడదాకా ప్రజల్లో ప్రజల మనిషిగా రాణించాడని ఎమ్మెల్యే గుర్తు చేశారు. తన గెలుపులోను రాజమల్లు . కీలక పాత్ర పోషించారని, కానీ కొద్దిరోజులకే ఆయన అకాల మరణం పొందడం తనను ఎంతో బాధించిందన్నారు. ఆయన మన మధ్య లేకున్నా ఆయన ఆలోచనలను అనుసరిస్తామన్నారు. ఆయన కుటుంబానికి రాజకీయంగా తాను, తమ పార్టీ అండగా ఉంటుందన్నారు. తన తండ్రి విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఆవిష్కరించి, తమ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే విజయరమణ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రాజమల్లు, కుమారులు, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిరుదు సుశీల,మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీల చైర్మన్ లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కార్యక్రమ ఆహ్వాన కమిటీ సభ్యులు గోపగాని సారయ్య గౌడ్, సాయిరి మహేందర్, ముస్త్యాల రవీందర్, కోఆర్డినేటర్ కందుకూరి ప్రకాష్ రావు, మరియు సయ్యద్ మస్రత్, ఉప్పు రాజు, నూగిళ్ళ మల్లయ్య, ఆకుల నర్సయ్య,దానాయక్ దామోదర్ రావు,చిలుక సతీష్, వేగోళం అబ్బాయ్య గౌడ్ సమా రాజేశ్వర్ రెడ్డి, గజనవేణి సదయ్య, , బొజ్జ శ్రీనివాస్, కదర్ల శ్రీనివాస్, మరియు కౌన్సిలర్లు రాజమల్లు గారి పూర్వ స్నేహితులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు...



**అగ్నిధార న్యూస్ మంథని :**మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల్లో ఒకటైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలకు పాల్పడ్డ గ్రామ కార్యదర్శి జైపాల్ కారోబార్ చందా రాజయ్యలపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ఎస్సీ మాల కులస్తులు ఆర్డీవో,మంథని ఎంపీడీవో కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వ పథకాల కోసం సర్వే చేస్తున్నప్పుడు అనర్హులకు లబ్ధి చేకూరే లాగా ఫోటోలు తీశారని అన్నారు. అదేవిధంగా గ్రామంలో లేని వాళ్లకు సొంత బిల్డింగ్లు ఉన్నవారికి , ప్రభుత్వ ఉద్యోగులకు , మృతి చెందిన వారికి వేరే రాష్ట్రంలో ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. రేషన్ కార్డులు ఎంపిక విషయంలో సైతం ఇదేవిధంగా అక్రమాలకు తెరలేపారని వివరించారు. వెంటనే సూరయ్యా పల్లి గ్రామంలో రి సర్వే చేపించి అర్హులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందేలాగా చర్యలు తీసుకోవడంతో పాటు అనర్హులకు లబ్ధి చేకూరేలాగా వ్యవహరించిన గ్రామ కార్యదర్శి కారోబార్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ల వెంకన్న ,జంజర్ల రాజు ,జంజర్ల గట్టయ్య ,ఆర్ల లింగయ్య ,జంజర్ల మల్లేష్ ,జంజర్ల వెంకన్న , జంజర్ల చిన్న మల్లయ్య ,ఆర్ల కార్తీక్, సతీష్ ,జంజర్ల శంకర్ లతోపాటు పలువురు ఉన్నారు.

## బాలికలు గొప్ప లక్ష్యాలతో ముందుకు సాగాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి :** బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం వేడుకలలో ఆయన పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో బాలిక లకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని, ఆ పరిస్థితి నేడు మారి బాలికలకు సమానంగా విద్యా అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, బాలికలు ఈ రంగంలో రాణించలేరనే అపోహలను తొలగించే దిశగా బాలికలంతా విద్య, వైద్యం, క్రీడలు, సాంస్కృతిక, మొదలైన వివిధ అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. బాలికలను సంరక్షించాలని, వారిని చదివించాలని బాల్య వివాహాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నేటి బాలికలు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బేటి బచావో బేటి పడావో కు మద్దతుగా ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ బొర్డు పై కలెక్టర్ సంతకం చేశారు. ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం సంబంధించి పోస్టర్ ఆవిష్కరించారు, కలెక్టరేట్ ఆవరణలో విద్యార్థినులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిసిడిఓ జి. కవిత, పెద్దపల్లి సీడీపీవో కె. కవిత, సంపద కుమారి ,అంగన్వాడీ సూపర్ వైజర్లు ప్రేమలత, పుష్పాలత, డీసీపీఓ కమలాకర్, పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ కె. అనిల్, సఖి కోఆర్డినేటర్ డి. స్వప్న, చైల్డెన్ కోఆర్డినేటర్ బి. ఉమాదేవి, మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిటరసీ ఎస్. సంధ్య, అకౌంటెంట్ సమత, ఐసిపిఎస్, సఖి బృందాలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు అండగా కాంగ్రెస్ పార్టీ

**పదేళ్లు ఏమిచేయలేని వాళ్ళు మాట్లాడితే సహించేది లేదు.......**

**నిజమైన ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుంది....**

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నర్సంపేట :** నిజమైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని నిరుపేదలైన అర్హులందరికీ అండగా నిలుస్తుందని స్థానిక శాశనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేట మండలం గురిజాలలో జరిగిన గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరైనటువంటి ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ, పదేళ్లలో ఏమి చేయలేని ప్రతిపక్ష పార్టీలు మాట్లాడితే సహించేది లేదని అన్నారు. గెలిచిన నాటి నుంచి నిత్యం ప్రజల్లోనే ఉంటు,ప్రజా పాలన అందిస్తున్నామని వివరించారు.ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, పథకాలు ఈనెల 26 నుండి అమలు చేయనున్నాయని అన్నారు, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే అభివృద్ధి, సంక్షేమం జోడేడ్ల మాదిరిగా ముందుకు సాగిస్తున్నామని,నాడు ఎన్నికల హామీలలో భాగంగా ఆరు గ్యారెంటీలను ప్రజలకు ఇచ్చిన మాదిరిగానే ఇప్పటికే ఉచితంగా మహిళలకు బస్ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ పంపిణి, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు అమలులో ఉన్నాయని గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం, పట్టణం లేదన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రేషన్ కార్డుల పంపిణీ జరిగిందన్న విషయాన్ని గుర్తు చేశారు, నిజమైన అర్హులకు తప్పకుండ పథకాలు అమలు జరుగుతాయాని, ప్రతిపక్ష పార్టీలు గొడవలు చేయాలనీ చూస్తున్నారని,ప్రజలే వాళ్ళకి సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. అర్హులకు పేరు నమోదు కాకుంటే ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు, ఈ ప్రక్రియ నిరంతరం అని గుర్తు చేశారు. గడిచిన పదేళ్ల కాలంలో గత పాలకులు కొత్త రేషన్ కార్డులు, కొత్త ఇండ్లు ఇచ్చిన దాఖలాలు లేవని, ఇప్పుడు నక్క జిత్తులుగా నాటకాలు వేస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గ పరిధిలోని నేరుగా తిరుగుతున్నానని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి శిక్షణా తరగతుల ద్వారా యువతకు మహిళలకు చైతన్యం

**ఆదిలీల ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆదినారాయణ**

**హైదరాబాదు :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నైపుణ్యం అభివృద్ధి శిక్షణ తరగతులను స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా నిర్వహించి యువత మరియు మహిళలలో చైతన్యం తీసుకొని వచ్చి ఉపాధి కల్పనకై కృషి చేయాలని ఆది లీలా ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆదినారాయణ తెలిపారు చిత్తూరు ఎంపి డి ప్రసాద్ రావు ని హైదరాబాదులోని గచ్చిబౌలిలో వారి స్వగృహంలో కలసి నైపుణ్యం అభివృద్ధి శిక్షణా తరగతులను ప్రోత్సహించే స్వచ్ఛంద సేవా సంస్థలకు ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఎంపీ ప్రసాదరావు గారు సానుకూలంగా స్పందించారు త్వరలోనే ఆది లీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో ఉన్న స్వచ్ఛంద సేవా సంస్థలతో కలసి ప్రభుత్వ సహాయ సహకారాలతో గ్రామాలలో నైపుణ్యం అభివృద్ధి శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు కార్యక్రమంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబి శ్రీధర్ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి డాక్టర్ బాలకృష్ణ స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వందనం రాజు అడ్వకేట్ మాధవి తదితరులు పాల్గొన్నారు

## నిబంధనల ప్రకారం ప్రయివేట్ ఆసుపత్రుల్లో సేవలు అందించాలి

**జయశంకర్ భూపాలపల్లి :** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని యోధా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, దేవ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రులలోని అల్ట్రా సౌండ్ మెషిన్ లను పరిశీలించారు. అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ.. ప్రైవేటు ఆసుపత్రులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వైద్య సేవలు అందించాలని అనుమతి పత్రాలను, వార్డులలో మరియు పేషెంట్స్ కి అందిస్తున్న సేవలు వారికి కల్పిస్తున్న సౌకర్యాలు గురించి ఆసుపత్రులలో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆసుపత్రులకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని రిజిస్ట్రేషన్ లేని ఆస్పత్రులపై చట్టపర్యమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆసుపత్రి రిజిస్ట్రేషన్ పత్రాలు, బయో మెడికల్ వేస్ట్ రిజిస్ట్రేషన్, పొల్యూషన్, ఫైర్ పత్రాలను తనిఖీ చేశారు ప్రైవేట్ ఆసుపత్రులలో చార్జిలిస్టు, టెస్టుల వివరాలు తెలిపే విధంగా బోర్డులు తెలుగులో ఏర్పాటు చేయాలన్నారు. డాక్టర్ల పేర్లు, స్టాఫ్ వివరాలు డిస్ప్లే చేసి ఉంచాలని తెలియజేశారు, అర్హత అలిగైన సిబ్బందిని మాత్రమే ఆసుపత్రులలో నియమించాలని సూచించారు. యోధ హాస్పిటల్ లో అల్ట్రాసౌండ్ మిషన్ పనితీరును పరిశీలించారు. ఆన్లైన్లో విధిగా అప్లోడ్ చేస్తున్నారా లేదా చూశారు రికార్డును పరిశీలించి సిజేరిన్ ఆపరేషన్లను తగ్గించి సాధారణ కాన్పులు చేయాలని సూచించారు. ప్రతి నెల విధిగా ఫామ్ ఎఫ్ మరియు సి సెక్షన్ ఆడిట్ ఫామ్ ఆఫీసుకు సబ్మిట్ చేయాలని ఆదేశించినారు.

## నెహ్రూ యువ కేంద్రం జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ ప్రసాద్

**జగిత్యాల :** పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడ పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ప్రసాద్ పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ కి సుమారు 200 మంది జగిత్యాల జిల్లా వివిధ మండలాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలు శుక్రవారం, శనివారం జరగనున్నాయిని. నిర్వాహకులు తెలిపారు. 25 తేదీన ఫైనల్స్ జరగనున్నాయి. గెలుపొందిన విజేత జట్టులకు 25 వ తేదిన బహుమతి ప్రధానోత్సవం చేస్తారని నిర్వహాకులు తెలిపారు . ఈ కార్యక్రమంలో చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సైకాలజిస్ట్ పోలవేణి భూమేష్, నెహ్రు యువకేంద్రం వాలంటీర్ మారం గణేష్, క్రీడ కారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలయ్యకు జోడీగా సంయుక్త



డాకు మహరాజ్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న బాలయ్య.. ప్రస్తుతం ఆఖండ 2 లో నటిస్తున్న విషయం తెలిసిందే. తనకు అచ్చొచ్చిన దర్శకుడు.. సింహ, లెజెండ్, అఖండ లాంటి బ్లాక్ బస్టర్‌లను అందించిన బోయపాటి శ్రీనుతో మళ్లీ చేతులు కలిపాడు బాలయ్య. ఈ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'అఖండ 2 - తాండవం' బ్లాక్ బస్టర్ చిత్రం అఖండ సినిమాకు సీక్వెల్‌గా ఈ మూవీ తెరకెక్కనుంది. ఇప్పటికే మహకుంభమేళతో పాటు ఏపీ పరిసరాల్లో షూటింగ్ ప్రారంభించిన ఈ చిత్రం త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనుంది. ఈ నేపథ్యంలో మూవీ నుంచి హీరోయిన్‌ని పరిచయం చేసింది చిత్రబృందం. ఈ మూవీలో మలయాళ భామ సంయుక్త నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా సంయుక్త పోస్టర్‌ని పంచుకుంది. ఇక ఈ సినిమాను 14రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట %దీదీ%4 నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి బాలయ్య కూతురు తేజస్విని కూడా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అఖండ తరువాత ఈ సినిమా వస్తుడటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ చిత్రం పొలిటికల్ టచ్‌తో ఉండబోతున్నట్లు తెలుస్తుంది.



## రాఘవా లారెన్స్ కాంచన-4లో ఇద్దరు భామలు ఫైనల్

హార్రర్ కామెడీ జోనర్ సినిమాలకు దక్షిణాదితోపాటు ఉత్తరాది ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఇదే జోనర్‌లో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న ప్రాంఛైజీ కాంచన. టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాఘవా లారెన్స్ కాంపౌండ్ నుంచి ఈ ప్రాంఛైజీలో ఇప్పటికే మూడు పార్టులు రాగా.. ఇప్పుడిక కాంచన 4 టైం కూడా వచ్చేసింది. ఈ చిత్రంలో పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయని తెలిసిందే. అంతేకాదు బీటౌన్ డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి కూడా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తుందని మరో అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ విషయాన్ని నిర్మాత మనీశ్ షా ప్రకటించాడు. ఈ చిత్రాన్ని గోల్డ్ మైన్ ఫిలిమ్స్ తెరకెక్కించనుంది. ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులను ఫైనల్ చేయాల్సి ఉందని ఇప్పటికే ఓ చిట్‌చాట్‌లో చెప్పాడు మనీశ్ షా. కాంచన 4 జనవరి లేదా ఫిబ్రవరి 2025లో సెట్స్‌పైకి వెళ్లనుందని.. హిందీ, తమిళం, తెలుగు, మలయాళ భాషల్లో తెరకెక్కించబోతున్నామని చెప్పారు. ఈ మూవీ రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. కాంచన 4 గురువారం ప్రారంభమైంది. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత డిజిటల్ విడుదల అవుతుందని మనీష్ షా స్పష్టం చేశారు. హిందీ వెర్షన్ కూడా జాతీయ స్థాయిలో విడుదలవుతుందన్నారు మనీశ్ షా. కాంచన సిరీస్‌కు హిందీలో కూడా మంచి క్రేజ్ ఉంది. ఈ చిత్రాన్ని బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ హిందీలో లక్ష్మీగా రీమేక్ చేశారు. ఈ సీజన్‌లో హార్రర్ సినిమాలు ప్రధాన పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో.. కాంచన 4 కంటెంట్ క్లిక్ అయితే మాత్రం అది నిస్సందేహంగా నిర్మాతలకు కాసుల వర్షం కురిపించే సినిమాగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.




## 'దళపతి 69' ఫస్ట్ లుక్ వచ్చేది అప్పుడే!

రాజకీయల్లోకి ఎంట్రీ ఇచ్చిన తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్ తన చివరి చిత్రం దళపతి69లో నటిస్తున్న విషయం తెలిసిందే. అందరూ గోట్ సినిమానే విజయ్‌కు చివరి చిత్రం అనుకున్నారు. అయితే గోట్ కాకుండా అభిమానుల కోసం మరో సినిమాను ప్రకటించాడు విజయ్. తన చివరి చిత్రం ప్రజ సమస్యలపై ఉండబోతున్నట్లు ప్రకటించాడు. దళపతి 69 గా వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను కార్తీ (ఖాకీ) సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న హెచ్.వినోద్ దర్శకత్వం వహించబోతున్నాడు. అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రోడక్షన్ ఈ మూవీని నిర్మించనుంది. ప్రేమలు ఫేమ్ మమితా బైజు ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఇప్పటికే శరవేగంగా షూటింగ్ పూర్తిచేసుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ తాజాగా అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ని రిపబ్లిక్ డే కానుకగా.. జనవరి 26 విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. తెలుగు మూవీ భగవంత్ కేసరి సినిమాకు రీమేక్‌గా వస్తున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై మేకర్స్ కూడా క్లారిటీ ఇస్తూ.. రీమేక్ కాదని వెల్లడించారు.



## ఒక్క సినిమాతోనే సెన్సేషన్

### జిమ్‌లో తెగ కష్టపడుతున్న వయ్యారి



సాధారణంగా సినీరంగంలో తెలుగమ్మాయిలకు అవకాశాలు అంతగా రావు అనేది ఇండస్ట్రీలో టాక్. కానీ ఇప్పుడు టాలీవుడ్ లో తెలుగమ్మాయిలు సత్తా చాటుతున్నారు. అంజలి, ఐశ్వర్య రాజేశ్, వైష్ణవి చైతన్య, కావ్య కళ్యాణ్ రామ్ వంటి ముద్దుగుమ్మలు చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. అయితే ఇప్పుడిప్పుడే తెలుగు చిత్రపరిశ్రమలో సత్తా చాటుతుంది ఓ హీరోయిన్. చేతినిండా సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడిపేస్తుంది. అటు వరుస సినిమాల్లో నటిస్తూనే ఇటు జిమ్ లో తెగ కష్టపడుతుంది. తాజాగా ఈ బ్యూటీకీ సంబంధించిన క్రేజీ ఫోటోస్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. ఇంతకీ ఆ వయ్యారి ఎవరో తెలుసా.. ? కథానాయికగా మొదటి సినిమాతోనే సూపర్ హిట్ అందుకుంది. అందులో అద్భుతమైన నటనతో నటిగా ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత మరో సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. ఆ హీరోయిన్ మరెవరో కాదు. తనే అచ్చ తెలుగమ్మాయి వైష్ణవి చైతన్య. యూట్యూబ్ లో షార్ట్ ఫిల్మ్ ద్వారా చాలా ఫేమస్ అయ్యింది వైష్ణవి చైతన్య. సాఫ్ట్ వేర్ డెవలపర్ సిరీస్ ద్వారా సోషల్ మీడియాలో స్టార్ గా మారిపోయింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఇక ఈ అమ్మడు హీరోయిన్ గా నటించిన బేబీ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన ఈ చిత్రానికి యూత్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇందులో ప్రియుడిని మోసం చేసిన ప్రియురాలి పాత్రలో అద్భుతమైన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది. దీంతో వైష్ణవికి ఒక్కసారిగా మంచి గుర్తంపు వచ్చింది. ఆ తర్వాత తెలుగులో వరుస ఆఫర్స్ వచ్చాయి. బేబీ సినిమాతో వైష్ణవి చైతన్య కెరీర్ ఒక్కసారిగా మారిపోయింది. బేబీ తర్వాత తను నటించిన పలు చిత్రాలు విడుదలై మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. ప్రస్తుతం ఆమె సిద్ధు జొన్నలగడ్డతో కలిసి ఓ సినిమా చేస్తుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్ ఆకట్టుకున్నాయి. త్వరలోనే ఈ మూవీ అడియన్స్ ముందుకు రానుంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com